

అపజయాలు తప్పులు కావు.. అవి భవిష్యత్తు పాఠాలు

- ఏపీజే అబ్దుల్ కలాం


# జనస్వరం

అక్షరమే ఆయుధం

www.janaswaram.com



**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 9642067900



సంపుటి : 1 | సంచిక : 73 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : (19-12-2021) | పేజీలు : 9

/ janaswaramNEWS /9642067900


# విశాఖ ఉక్కు.. ఆంధ్రుల హక్కు..







#Raise_Placards_ANDHRA_MP #SaveVizagSteelPlant

# విశాఖ ఉక్కు పరిరక్షణ బాధ్యత వైసీపీదే

- ఈ పార్లమెంటు సమావేశాల్లోనే వైసీపీ ఎంపీలు ప్లకార్డులు ప్రదర్శించి.. మాట్లాడాలి
- అఖిలపక్షం ఏరాటు చేసి ఢిల్లీ తీసుకువెళ్లి చర్చించాలి
- స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు జనసేన కట్టుబడి ఉంటుంది
- అపుల్లో ఉందని స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరించినట్టే అప్పుల అంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రైవేటుపరం చేస్తారా.. ?
- అమరావతి మాదిరి స్టీల్ ప్లాంటుకి కూడా అండగా నిలబడతాం
- వైసీపీ ఏపీ ఆరోగ్యానికి హానికరం.. దూరం పెట్టండి
- వైసీపీ వేసే ఓటు పెనం మీద పడిన వర్షపు చినుకు లాంటిదే.. ఆవిరైపోవడమే.
- నా సినిమాలు ఆపి ఆర్థిక మూలాల్ని దెబ్బకొడితే భయపడతాననుకున్నారా..?
- వైసీపీని ఏడుకొండలవాడు కూడా భరించలేకపోతున్నారు
- సొంత జిల్లాకు కష్టం వస్తే పట్టించుకోని సీఎం.. స్టీట్ ప్లాంట్‌ని ఏం పట్టించుకుంటారు..?
- ప్రాజెక్టుల సంగతి దేవుదెరుగు శిలాఫలకం కూడా వేయలేకపోయారు
- 500 మంది సలహాదారులు ఉండి ఏమి ప్రయోజనం..?
- 2024లో కొత్త ప్రభుత్వాన్ని తీసుకువచ్చి వైసీపీ చేసే ప్రతి పనికీ సమాధానం చెప్పిస్తాం
- విశాఖ ఉక్కు పరిరక్షణ సంఘీభావ దీక్షలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కల్యాణ్

**మంగళగిరి, (జనస్వరం) :** విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ బాధ్యత వైసీపీదేనని, ఈ పార్లమెంటు సమావేశాల్లోనే వైసీపీ ఎంపీలు స్టీల్ ప్లాంట్ పరిరక్షణపై ప్లకార్డులతో ఆంధ్రప్రదేశ్ ప్రజల మనోభావాలు వ్యక్తపరదాలని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. కచ్చితంగా పార్లమెంట్లో విశాఖ ఉక్కుపై మాట్లాడాలి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వమే అఖిల పక్షాన్ని ఢిల్లీ తీసుకువెళ్ళి చర్చించాలని తెలిపారు. విశాఖ ప్లాంట్ పరిరక్షణకు జనసేన పార్టీ కట్టుబడి ఉంటుందనీ, అఖిలపక్షంతో కూర్చుని ప్రైవేటీకరణను ఆపేందుకు ప్రయత్నం చేస్తామని తెలిపారు. అయితే అంత కంటే ముందు వైసీపీ



స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు, నిలబడుతుందా లేదా అన్నది తేల్చుకోవాలన్నారు. సమస్య వచ్చినప్పుడు జనసేన పార్టీ కావాలి.. ఓటు వేసేందుకు మాత్రం వైసీపీ కావాలని ఆలోచిస్తే.. ఇలాంటి పరిస్థితులే ఉత్పన్నమవుతాయని చెప్పారు. వైసీపీ ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యానికి హానికరమని, దాన్ని అంతా దూరంగా పెట్టాలని స్పష్టం చేశారు. ఈ అంశాన్ని ఒక నినాదంగా ముందుకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. ఆదివారం మంగళగిరిలోని జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయంలో విశాఖ ఉక్కు పరిరక్షణ సంఘీభావ దీక్షను చేపట్టారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పార్టీ నాయకులతో కలిసి దీక్షకు కూర్చున్నారు. దీక్ష విరమణ అనంతరం పవన్ కళ్యాణ్ ప్రసంగిస్తూ... "విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆగాలి. డ్రెడ్జింగ్ కార్పోరేషన్ పైవేటీకరణను ఎలా అడ్డుకున్నామో అదే మాదిరి విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను అడ్డుకునేందుకు కూడా సిద్ధంగా ఉన్నాం. అయితే అంతకు ముందు వైసీపీ ప్రభుత్వాన్ని కార్మిక సంఘాలు బలంగా నిలదీయాలి. బొత్స సత్యనారాయణ లాంటి పెద్దలను, శ్రీకాకుళం జిల్లాలో ఉన్న పెద్ద నాయకులను సంఘీభావం తెలపమని అడగండి. ఎమ్మెల్యేలు, ఎంపీలను కేంద్రాన్ని అడగమని చెప్పండి. వైసీపీ నిలబడకపోతే వారిని బాధ్యుల్ని చేస్తూ విశాఖ స్టీల్ ప్లాంట్ ని రక్షించుకునే బాధ్యతను జనసేన పార్టీ భుజాన వేసుకుంటుంది.

**మావల్ల కాదు అని వైసీపీ చెబితే...**

వైసీపీకి ఉన్నట్టు జనసేన పార్టీకి 22 మంది ఎంపీలు ఉంటే స్టీల్ ప్లాంట్ కు ఈ పరిస్థితి వచ్చేది కాదు. వైసీపీ మీద ఒత్తిడి తీసుకురావడానికి ఎంత సమయం కావాలో తీసుకోండి. స్టీల్ ప్లాంట్ కోసం కార్మికులు, కార్మిక సంఘాలు, భూములు కోల్పోయిన రైతు సంఘాలు బలంగా నిలబడితే సమస్యను ఢిల్లీ వరకు తీసుకువెళ్లేందుకు మా వంతు ప్రయత్నం మేము చేస్తాం. జాతీయ స్థాయి నాయకత్వం నన్ను వ్యక్తిగతంగా ఇష్టపడినా... నా మాట శాసనం కాదు.

మిగతా 4లో..



పాఠకులకు, శ్రేయోభిలాషులకు మరియు జనసైనికులకు
క్రిస్మస్ శుభాకాంక్షలు

విశాఖ ఉక్కుపై రాష్ట్ర ప్రభుత్వం

## కేంద్రాన్ని నిలదీయండి ?

**జనసేనపార్టీ వీర మహిళ రాయపాటి అరుణ**



**ఒంగోలు, (జనస్వరం) :** విశాఖ ఉక్కు పరిశ్రమ కాపాడడానికి అఖిలపక్షం పెట్టమని అడిగిన జనసేన పార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ ప్రశ్నిస్తే, వైసిపి నాయకులు ఎందుకు కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించడం లేదని ప్రకాశం జిల్లా జనసేన సంయుక్త కార్యదర్శి రాయపాటి అరుణ డిమాండ్ చేశారు. ఒంగోలులో మంగళవారం ఒక ప్రకటన చేస్తూ కేసులకు భయపడ్డారా లేదా లోపాయకారి ఒప్పందం ఏదైనా చేసుకున్నారా ప్రజా సమస్యల గురించి మాట్లాడితే సినిమా డైలాగులు అంటు మీరు పెడుతున్న ప్రెస్ మీట్లు కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించడానికి ఎందుకు పెట్టడం లేదు.

మిగతా 4లో..

విశాఖ ఉక్కుపై ప్రభుత్వం నోరు విప్పాలి ! 5 లో
ఆదివాసి భాష విద్యా వలంటీర్లను ప్రభుత్వం రెన్యువల్ చేయాలి 6 లో
రాష్ట్రం దివాళా తీస్తోందని చెప్పుకునే పరిస్థితి వైసీపీది 7 లో
అమరావతికే జనసేన కట్టుబడి ఉంది 8 లో

# చెరుకు రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలి

**జనసేనపార్టీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి బాబు పాలూరు**



**విజయనగరం, (జనస్వరం) :** విజయనగరం జిల్లా పార్వతీపురం నియోజకవర్గం సీతానగరం మండలంలో గల లచ్చయ్యపేట సుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం దాదాపు ఐదు సంవత్సరాల నుంచి రైతులకు సకాలంలో బకాయిలు చెల్లించకపోవడం వల్ల రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొవలసి వచ్చింది. చివరకు చెరుకు రైతులు సహనం కోల్పోయి ఫ్యాక్టరీ వద్ద నిరసన రూపంలో తమ గోడును ప్రభుత్వానికి యాజమాన్యానికి విన్నవించుకుందామని ఆందోళనకు దిగితే, ఫ్యాక్టరీ యాజమాన్యం ప్రభుత్వం పోలీస్ శాఖ ముగ్గురూ కలిసి రైతులను అక్రమంగా అరెస్టు చేసి వారిపై అక్రమ కేసులు పెట్టడం జరిగింది. చివరకు రైతులపై లాఠీఛార్జి చేయడం రైతులు తీవ్ర గాయాలు పాలవ్వడం జరిగింది. వెంటనే జనసేన పార్టీ ఆ విషయం తెలుసుకొని రైతులకు పూర్తి మద్దతు ఇవ్వడం జరిగింది. తరువాత రెండు రోజుల వ్యవధిలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి బాబు పాలూరు ఆధ్వర్యంలో జనసైనికులు అంతా కలిసి తీవ్ర స్థాయిలో నిరసన తెలియజేయడం జరిగింది. వెంటనే ప్రభుత్వం దిగివచ్చి బొత్స సత్తిబాబు పదిరోజుల్లో రైతులు బకాయిలు చెల్లిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అయితే రోజులు గడుస్తున్నా రైతులకు న్యాయం జరగకపోగా నిన్న రాత్రి సాలూరు మక్కువ సీతానగరం మొదలైన మండలాల్లో గల రైతులకు గ్రామానికి 5 మందికి చొప్పున దాదాపు పది సెక్షన్ల కింద రైతులపై కేసులు పెట్టి వారికి నోటీసులు ఇవ్వడం జరిగింది.

మిగతా 4లో..

## జంగారెడ్డిగూడెంలో బస్సు ప్రమాదం అత్యంత బాధాకరం

**జనసేన అధినేత పవన్ కళ్యాణ్**

జంగారెడ్డిగూడెం, (జనస్వరం) : జంగారెడ్డిగూడెం సమీపంలో చోటు చేసుకున్న ఏపీఎస్ ఆర్టీసీ బస్సు ప్రమాదంలో 10 మంది మృతి చెందారనే విషయం ఆవేదన కలిగించింది. ఎంతో బాధాకరమైన ప్రమాదమిది. వంతెనపై నుంచి జల్లేరు వాగులోకి బస్సు పడిపోవడం వల్ల ఈ ఘోరం సంభవించడం దురదృష్టకరం. ఈ ప్రమాదంలో గాయపడినవారికి మెరుగైన వైద్యం అందించాలని సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాను. మృతుల కుటుంబాలకు నా తరపున, జనసేన పక్షాన ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను. బాధిత కుటుంబాలకు న్యాయమైన పరిహారం అందించాలి. ఈ ఘోర ప్రమాదానికి గల కారణాలపై అధ్యయనం చేసి ప్రమాదాల నివారణకు తగిన చర్యలు చేపట్టాలి.

## జనసేన పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా నాయకుడిగా ఆటోడ్రైవర్



**మహాదేవపూర్, (జనస్వరం) :** మహాదేవపూర్‌కు చెందిన ఆటో డ్రైవర్ శేషాజ్వల రాజేష్ ని జనసేన పార్టీ రాష్ట్ర స్థాయి నాయకులు ఉమ్మడి కరీంనగర్ జిల్లా నాయకులుగా నియమించారు. జనసేన పార్టీ బలోపేతం చేసేలా ప్రజల్లోకి బలంగా పార్టీని తీసుకు వేళ్ళాలనే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర ఇంఛార్జ్ నేమురి శంకర్ గౌడ్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా తెలంగాణ రాష్ట్ర యువజన సెక్రెటరీ శ్రీముల హరీష్ సూచనల మేరకు రాష్ట్ర యువజన విభాగ రాష్ట్ర అధ్యక్షులు వంగా లక్ష్మణ్ కమిటీని ప్రకటించారు. ఈ కమిటీలో మహాదేవపూర్‌కి చెందిన ఆటో డ్రైవర్ శేషాజ్వల రాజేష్‌ని ఉమ్మడి కరీంనగర్ జిల్లా పార్టీ యువజన విభాగం ఎక్సిక్యూటివ్ సభ్యులుగా ప్రకటించారు. ఈ సందర్భంగా నా మీద నమ్మకం తో నాకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా పార్టీ యువజన విభాగం ఎక్సిక్యూటివ్ సభ్యులుగా నియమించినందుకు ధన్యవాదాలు అని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని శేషాజ్వల రాజేష్ తెలిపారు.

# నా ఆత్మకథ - తీరని వ్యధ : విశాఖ ఉక్కు




### సమస్త ఆంధ్ర ప్రదేశ్ ప్రజానీకానికి నమస్కారం

నేను గుర్తున్నానా.. ఉండే ఉంటాను.. మీరు మీ హక్కు గా పోరాడి సాధించుకున్న 'విశాఖ ఉక్కు' ను నేను. ఉద్యమ స్ఫూర్తితో ఊపిరులూదిన 'ఆంధ్రుల హక్కు'ను నేను. మీ మహా సంకల్పానికి ప్రతీకను, తెలుగు ప్రజల ఆత్మ గౌరవాన్ని, భారత భూమి కీర్తి పతాకాన్ని, ఉత్తరాంధ్ర కిరీటంలో నవరత్న భాసితాన్ని, మీ ఆకాంక్షలు నెరవేర్చిన విశాఖ ఉక్కు పరిశ్రమను, దగాపడిన దారుల్లో మీకు ఎదురుపడిన విజయ కేతనాన్ని, మీరు కోరుకున్న కీర్తి కిరీటాన్ని, మీ ఘన చరిత్రకు గర్వ కారణాన్ని నేను

దాదాపు అర్ధశతాబ్దం దాటిన నా అనుభవాల ప్రయాణాన్ని మీతో పంచుకోవాలని, నా తీరని వ్యధ తెలుపుకుందామని మీ ముందుకు వచ్చాను దయచేసి నాకోసం మీ విలువైన సమయాన్ని కేటాయించండి. నేను ఒక ప్రతిష్టాత్మక ఉక్కు పరిశ్రమగా నిలబడ్డాను అంటే దానికి కారణం మీరే, నన్ను నిలబెట్టింది మీరే, నా ధైర్యం మీరే, నా స్థైర్యం మీరే... 1953లో భాషా ప్రయుక్త రాష్ట్రంగా మద్రాసు రాష్ట్రం నుండి విడిపోయి రాజధానిని కోల్పోయి, అభివృద్ధికి దూరమైన అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అంతా ఒక్కటై ముక్తకంఠంతో పోరాడి సాధించుకున్న విజయానికి తార్కాణాన్ని. పరాయి పాలన నుండి స్వతంత్ర్యం సిద్ధించిన అనంతరం దేశాభివృద్ధి కొరకు ఏర్పాటు చేసుకున్న పంచవర్ష ప్రణాళికల్లో మొదటి 3 పంచవర్ష ప్రణాళికల్లో మన ఆంధ్ర రాష్ట్రం విస్మరించబడింది. అలాంటి సమయంలో నాలుగో పంచవర్ష ప్రణాళిక లో భాగంగా దేశంలో మరో రెండు ఉక్కు పరిశ్రమలను అందులోనూ దక్షిణ భారత దేశంలో ఒక కర్మాగారం ఏర్పాటు ప్రతిపాదన మన రాష్ట్రానికి ఆశా కిరణంలా కనిపించింది. పారిశ్రామికంగా అభివృద్ధి జరిగితే మన రాష్ట్ర అభివృద్ధికి బాట ఏర్పడుతుందని భావించి, మన రాష్ట్రంలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు కొరకు కేంద్ర ప్రభుత్వాన్ని కోరాలనే ఆలోచనకు అంకురార్పణ జరిగింది. 1964 శాసనసభ శీతాకాల సమావేశాల్లో పంచ వర్ష ప్రణాళిక పై చర్చ జరిగినప్పుడు ఉక్కు కర్మాగారం ఏర్పాటు ప్రతిపాదనకు రాష్ట్ర ప్రభుత్వం తరుపున అప్పటి ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి గారు శ్రీకారం చుట్టారు. ఈ ప్రతిపాదనకు అప్పటి ప్రతిపక్ష రాజకీయ పార్టీల నాయకుల నుండి కూడా మద్దతు లభించింది. దశాబ్ద కాలం పంచవర్ష ప్రణాళికల్లో ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం జరిగిందని జనం కూడా అసంతృప్తితోనే ఉన్నారు.

రాజకీయ ప్రాబల్యమో, నిర్లక్ష్యమో, మన ఆంధ్రప్రదేశ్ అంటే చిన్న చూపో తెలియదు కాని అప్పటికే ఉత్తర భారతదేశంలో రూర్కెలా (ఒడిశా), భిలాయ్ (మధ్యప్రదేశ్), అసన్‌సోల్ (పశ్చిమబెంగాల్) లలో మూడు కర్మాగారాలు ఏర్పాటైనాయి. కానీ మన రాష్ట్రం మీద శీతకన్నే.. కొత్తగా స్థాపించే ఉక్కు కర్మాగారాల్లో 4 వది బొకారో (బీహార్)లో నెలకొల్పాలని నిర్ణయం తీసుకున్నారు. 5వ కర్మాగారాన్ని దక్షిణ భారతదేశంలో ఏర్పాటు చేయాలన్న ఆలోచనను అందిపుచ్చుకోవాలన్న మన రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్ లోనే నెలకొల్పాలి అని పట్టుబట్టారు. ఉక్కు పరిశ్రమ స్థాపించాలంటే అంత సులువు కాదు అక్కడి పరిస్థితులను అధ్యయనం చేయాలి అనుకూలంగా నివేదిక రావాలి. మన దురదృష్టం మన వెంటే ఉంది హిందూస్థాన్ స్టీల్స్ వారిచ్చిన నివేదిక మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రతిపాదిత స్థలం విశాఖపట్నం అనువుగా లేదని నివేదిక అప్పటి మన ఆంధ్ర రాష్ట్రానికి చెందిన నీలం సంజీవ రెడ్డి కేంద్రంలో ఉక్కు శాఖా మంత్రి ఆయన 1965 జనవరి 27న బ్రిటిష్, అమెరికన్ స్టీల్ వర్క్షర్ ఇండియా కన్సార్షియం(BASIC) అనే ఒక సాంకేతిక నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేశారు. దేశంలోని విశాఖపట్నం, గోవా, హొస్పేట, సేలం, నైవేలీ ప్రదేశాలను పరిశీలించి, ఉక్కు పరిశ్రమ స్థాపనకు అనుకూల పరిస్థితులు, ప్రదేశాన్ని గుర్తించి నివేదికను అదే సంవత్సరం జూన్ 25న ఇచ్చారు. దక్షిణాదిలో సముద్రతీరాన్ని కలిగి ఉన్న విశాఖపట్నం, హొస్పేట ఉక్కు పరిశ్రమ స్థాపనకు అనువైన ప్రదేశాలుగా నివేదిక ఇచ్చారు. రవాణా సౌకర్యానికి వీలుగా ఓడరేవు ఉండటటం అదనపు సౌలభ్యంగా విశాఖపట్నం ఎంపిక అనివార్యం అవుతుందని, కేంద్రం విశాఖపట్నం లోనే ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేస్తుందని ప్రజలు బలంగా విశ్వసించారు. ఒక భారీ పరిశ్రమ ఏర్పాటైతే జరిగే అభివృద్ధి, ఉపాధి అవకాశాలు అంచనాలు మించసాగాయి. ఏర్పాటు ప్రకటనలో అలసత్వం, జనాల అసంతృప్తి కాస్తా ఆందోళనకు దారి తీశాయి. ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్షను తెలుపటానికి గాంధేయవాది తెన్నేటి విశ్వనాథం సారధ్యంలో ఒక అఖిలపక్ష కార్యాచరణ కమిటీ ఏర్పడి ప్రజాభిప్రాయాన్ని ఉక్కుకర్మాగార ఏర్పాటుకు ఊతం ఇచ్చేలా మార్చగలిగారు.

నాటి ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి విశాఖపట్నంలో ఉక్కు కర్మాగారం ఏర్పాటుకు హామీ ఇచ్చారు. కానీ కర్మాగారం ఏర్పాటుకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. లాల్ బహదూర్ శాస్త్రి ఆకస్మిక మరణంతో ఇందిరాగాంధీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. ఉక్కు కర్మాగారం ఊసే లేదు. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా 1965 జూలై శాసనసభ సమావేశాలలో దేశంలో ఏర్పాటు చేసే 5వ ఉక్కు కర్మాగారం ఏర్పాటయ్యే ప్రాంత ప్రకటన విషయమై ప్రజల్లో నెలకొన్న సందిగ్ధత, అత్యవసరంగా గుర్తించాలి అని తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. కానీ దేశ ఆర్థిక వ్యవస్థ ఇబ్బందుల కారణంగా 5 వ ఉక్కు కర్మాగారం ఏర్పాటు సాధ్యం కాదు అని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ సెప్టెంబర్ లో తెలిపారు. ఆర్థిక పరమైన ఇబ్బందులు ఒక కారణం అయితే దక్షిణాది రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక నుండి కూడా ఉక్కు కర్మాగారం తమ రాష్ట్రాలలో ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు రావటం మరోకారణం. ఇది కాక తమిళనాడు ముఖ్యమంత్రి సేలంలో ఉక్కు కర్మాగారం ఏర్పాటుకు హామీ ఇచ్చిందని ప్రకటించడం, ఇంకో రాష్ట్రానికి ఉక్కు కర్మాగారం ఇచ్చేస్తారనే ఊహాగానాల మధ్య మన ఆంధ్ర రాష్ట్రం ఇంకోసారి తీవ్ర అన్యాయానికి గురౌతున్నామని భావించారు దశాబ్దాల దాగుడు మూతలు, ఏళ్ల తరబడి వెనుకబాటు, అన్నీ నడమంత్రంగా నష్టపోవటం, అభివృద్ధిని అర్ధాంతరంగా వదులుకోవడం, సానుకూలత లేని రాజకీయాలు, కేంద్ర ప్రభుత్వ నిరాదరణ, అనుకూలత ఉండి అవకాశాలు అందుకోలేకపోతున్నాం అనే అసంతృప్తి ఆవేదనగా మారి "విశాఖ ఉక్కు – ఆంధ్రుల హక్కు" నినాదంతో ప్రజలు ఉద్యమ బాట పట్టారు.

అక్టోబర్ 15న గుంటూరుకు చెందిన అమృత రావు విశాఖపట్నం నుండి ఆమరణ నిరాహార దీక్ష మొదలు పెట్టారు. ఒక్కొక్కరుగా ప్రజలు, విద్యార్థులు, రాజకీయ పార్టీలు ఒక్కటై నిరసనలు తెలపటం, విద్యాసంస్థల బహిష్కరణ, బంద్ లు, నిరాహార దీక్షలు, బహిరంగ సభలు ఏర్పాటు చేసి ఉద్యమాన్ని ఉరకలు పెట్టించారు. ప్రముఖుల ఉపన్యాసాలు, చర్చలు ఉత్తేజాన్ని నింపేవి. ఆవేదన ఆగ్రహ జ్వాలాలుగా మారి ఎగసిపడిన సమయాన అన్యాయం జరుగుతుందన్న ఆందోళన చేపట్టిన చోట సమన్యాయం కోసం ఆరాటం మొదలై పోరాటంగా మారిన రణఘట్టంగా మారాయి విద్యార్థులు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన నిరసన ప్రదర్శనలు ఉద్రిక్తంగా మారాయి అసహనం, ఆవేశం ఆందోళన కారుల అసహనం, ఆవేశం మూల్యం కోట్ల రూపాయల ప్రభుత్వ ఆస్తుల ధ్వంసం. ఆందోళన కారులను నిలువరించాలని, ఆస్తుల విధ్వంసం అడ్డుకోవాలని పోలీసులు జరిపిన కాల్పుల్లో ఉద్యమ సాక్షిగా 32 మంది ప్రాణాలు కోల్పోయారు ఒక్క రోజులో 32 మంది ప్రాణాలు కోల్పోవడం కేంద్ర ప్రభుత్వాన్ని ఇరకాటంలో పడేసింది అనే చెప్పాలి. తప్పనిసరిగా ఉక్కు కర్మాగారం ఏర్పాటుకు ఒక ఉపసంఘం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటన చేయాల్సివచ్చింది. ఉక్కు కర్మాగార ఏర్పాటు ప్రతిపాదన, పోలీసుల కాల్పుల పై న్యాయ విచారణ కోరి ప్రభుత్వం తిరస్కరించటంతో ప్రతిపక్ష పార్టీల ఎంఎల్‌ఏ లు 67 మంది, యంపీలు 4 గురు రాజీనామా చేయటం అప్పట్లో ఒక సంచలనం. అంతటి నిస్వార్థ రాజకీయ భావాలు ఉండటం వల్ల సాధ్యం అయింది. 1970 లో విశాఖ ఉక్కు కర్మాగారం, స్థల పరిశీలనకు కమిటీ ఏర్పాటుకు పార్లమెంట్‌లో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ ప్రకటన చేశారు.

నిర్మాణానికి భూసేకరణ కోసం కురుపాం జమీందార్లు 600 ఎకరాలు భూమిని దానం చేశారు. ఇంకా ఎంతో మంది రైతులు అభివృద్ధికి వేసే బాటల్లో తమ అడుగులు కలిపి ఉక్కు కర్మాగారం కోసం తమ భూములు ఇచ్చారు. 26000 ఎకరాల విస్తీర్ణం అంటేనే ఎందరి ముందడుగుల ఫలమో అర్థం చేసుకోవాలి.

1971 – జనవరి 20 న ఉక్కు పరిశ్రమ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం జరిపించారు.

1972 – సాధ్యాసాధ్యాల నివేదిక

1974 – మొదటి దశ స్థల సేకరణ

1975 – M/S దస్తూర్ & కో సలహాదారుగా నియామకం ద్రవ్య ఉక్కు తయారీ కర్మాగార ఏర్పాటుకు ప్రతిపాదనలు

1977 – కర్మాగారం నిర్మాణానికి నిధులు మంజూరు.

1981 – రష్యా సహకారంతో నిర్మాణానికి ఒప్పందం (కోక్ ఒవెన్, సెగకొలిమి, సింటర్ ప్లాంట్)

1982 – బ్లాస్ట్ ఫర్నేస్ నిర్మాణం.

1982 – భారతీయ ఉక్కు సంస్థ (SAIL) నుండి వేరుపడి రాష్ట్రీయ ఇస్పాత్ నిగం లిమిటెడ్ (RINL) ఏర్పడింది.

1990 – ఉత్పత్తి ప్రారంభమైంది.

1992 – పూర్తి స్థాయిలో ఉత్పత్తి ప్రారంభం అప్పటి ప్రధాని పి. వి నరసింహారావు జాతి ప్రజలకు అంకితం ఇచ్చారు.

1994 – కోట్ల లాభాలను ఆర్జించి అగ్ర స్థానానికి చేరుకుంది

1998 – సొంత నిధుల కొరత సొంత గనులు లేక పోవడం వల్ల ఖాయిలా పడ్డ పరిశ్రమ జాబితాలో చేరింది

2000 – కార్మిక సంఘాల పోరాటాల ఫలితంగా వడ్డీలను ఈక్విటీ షేర్లుగా కేంద్రం మార్చటం జరిగింది

3.6 మెట్రిక్ టన్నుల నుండి 6.3 మెట్రిక్ టన్నులకి ఉత్పత్తి సామర్థ్యం పెంచేందుకు కర్మాగార విస్తరణ పనులకు 8,692 కోట్ల రూపాయల వ్యయంతో కూడిన పనులను నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ 2009 మే 29న ప్రారంభించారు.

నిర్ణీత వ్యవధిలో పూర్తి చేయలేక పోవటం అంచనాలకు మించిన వ్యయం నిధుల కొరత, సొంత గనులు లేకపోవటం వల్ల నష్టాల బారిన పడిపోయాను. ఈ ఏడాది జూలై లో కూడా 540.8 వేల టన్నుల ఉత్పత్తి సాధించి రికార్డు స్థాయి అమ్మకాలతో లాభాలను సాధించాను. ప్రాణాంతక కోవిడ్ అత్యవసర పరిస్థితుల్లో అపత్కాలంలో ఆయువు పోసే ప్రాణ వాయువును సరఫరా చేసిన ఘనత నాదే..

ఏళ్ల తరబడి ఎదురు చూపులు, ఎన్నో అడ్డంకులు, ఎన్నో అవరోధాలు, ఎన్నో పోరాటాలు, ఎన్నో ఒప్పందాలు, ఎన్నో ప్రాణ త్యాగాలు అన్నిటినీ అధిగమించి ఉత్పాదక పెంచుకొని ప్రపంచస్థాయిలో అగ్రగామిగా నిలిచాను. మినీ రత్న స్థాయి నుండి నవరత్న స్థాయికి ఎదిగాను. ప్రాణత్యాగాలతో రక్తాశ్రువుల ధారతో రచించిన ఖనిజ గ్రంథాన్ని రుధిరం స్వేదంగా మార్చుకొని శ్రమించిన చరిత నాది. ముడి ఇనుప ఖనిజం నుండి రకరకాల రూపాల్లోకి మారిపోయే నేను కోట్ల రూపాయలు లాభాలు ఆర్జించినాను. కసాయి పాలకుల కుటిల నిర్ణయాలతో పరాయిగా మారబోతున్న మీ ఉక్కు సంకల్పాన్ని. పోరాడి సాధించుకున్న "విశాఖ ఉక్కు"ను కదా.. నిరం తరం మనుగడ కోసం పోరాడుతున్న "ఆంధ్రుల హక్కు" ను కదా. ఆస్తులు ఉన్నా, అప్పులున్నాయని అన్నం పెట్టే అమ్మను వదిలేస్తారా? విపణి వీధిలో అమ్మేస్తారా? నేనూ.. అంతే కదా మీ.. సొంతం కదా. మీ ఆకాంక్షల సౌధంలో నిర్మితమైన కలల పరిశ్రమను కదా.. శ్రమశక్తిని నమ్ముకున్న ఖనిజ పరిశ్రమను కదా. ఖండాంతరాలు చేరిన ఖ్యాతిని వదిలేసి.. ఒంటరిగా నడవలేని నా నిస్సహాయతను.. రాసుకున్న పుటల్లో దాచకండి. కాలం చెల్లిన కాగితాల గీతలు మరచి, ఒప్పందపు రాతలను తలచి, కట్టుకున్న ఆశల హార్మ్యాలు, ఇసుక గూళ్లలా కూలిపోతుంటే, ఇనుప రాయిని నేను సైతం, నిప్పుల కొలిమిలో కాలి నీరై పోతున్నా, గతమెంతో ఘన కీర్తి సాధించిన నేను. స్వగతంలో రోదిస్తూ పరాయిని అయిపోతున్నాను. వైభవాన్ని చూసిన చోట విషాదం మిగిలింది. పోరాడలేక అలసిపోయి నిశ్శబ్దంగా నిలబడి ఉన్నాను. సంద్రపు ఘోషని మించిన నా గుండె గోసను వినిపించటానికి శక్తిని కూడగట్టుకుంటున్నాను. నాడు లక్ష్య సాధనకు లక్షల గొంతులు సాయం ఇచ్చి నడిపించారే%ా% నేడూ ఆ గొంతుకలు అరువు ఇవ్వండి. నన్ను పరాయి కానీయకుండా కాపాడండి.

ఇట్లు
మీ విశాఖ ఉక్కు – ఆంధ్రుల హక్కు
నా ఆత్మకథ – తీరని వ్యధజై ఆంధ్ర జై జై ఆంధ్ర
#Written By
@Krupa_JSP (ట్విట్టర్)

# విశాఖ ఉక్కు పరిరక్షణ బాధ్యత వైసీపీదే

(రెండో పేజీ తరువాయి)

22 మంది ఎంపీల మాట శాసనం. నేను ప్రజా క్షేత్రంలో మాత్రమే బలవంతుడిని. ఆ బలం నాకుంటే వైసీపీ వాళ్లలా చేతకాని వ్యక్తుల్లా కూర్చునే వాడిని కాదు. వైసీపీ మా వల్ల కాదు అంటే ప్రైవేటీకరణను ఆపేందుకు మా ప్రయత్నం మేము చేస్తాం. రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం బాధ్యత తీసుకోనప్పుడు ఎలా ముందుకు వెళ్లాలనే అంశం మీద ఆలోచించి ముందుకు వెళ్తాం. అయితే మద్దతు ఇవ్వని వైసీపీని ఎలా ఎండగట్టాలి? కేంద్రం మీద ఎలా ఒత్తిడి తీసుకురావాలన్న ఆలోచన చేద్దాం. జనసేన పార్టీ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు కట్టుబడి ఉంటుంది. అయితే కార్మికులు, కార్మిక సంఘాలు, నిర్వాసిత రైతులు, వారి కుటుంబాలు నిలబడకపోతే మీకు లేని కోపాన్ని మేము తెప్పించలేం.

**ఇక్కడి నుంచి మాట్లాడితే తాడేపల్లికి వినిపిస్తుంది**

కేంద్రంతో మాట్లాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలి. మాకు బాధ్యత లేదు అంటే ఎన్నికల సమయంలో 'మాటెందుకు ఇచ్చారు. అదే విషయాన్ని ప్రజలు నిలదీయాలి. విశాఖలో స్టీల్ ప్లాంట్ పెట్టుకుని మంగళగిరిలో నిరసన తెలపడానికి కారణం ఉంది. స్టీల్ ప్లాంట్ ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన అమృతరావు ప్రాతినిధ్యం వహించింది. తాడికొండ నియోజకవర్గం నుంచే. విశాఖ నుంచి మాట్లాడితే వినిపించని సీఎంకి మంగళగిరి నుంచి మాట్లాడితే అయినా వినబడుతుందేమోనన్నది కూడా దీక్ష ఇక్కడ పెట్టడానికి ఒక కారణం. రూ. 22 వేల కోట్ల అప్పు ఉందని విశాఖ స్టీల్ ప్లాంట్ ని ప్రైవేటీకరించాలని చూస్తే... మరి రూ. 6 లక్షల కోట్ల అప్పు ఉందని ఏపీని కూడా ప్రైవేటీకరిస్తారా? విశాఖ ఉక్కు కార్మికులకు, భూములు కోల్పోయిన రైతులకు మరోసారి మాటిస్తున్నాం. అమరావతికి ఎలా అయితే నిలబడ్డామో... మీకు అలాగే అండగా నిలబడతాం. అనాడు అమరావతి కదలదు అన్న మాటను అమిత్ షా మాటతో నిజం చేశారు. స్టీల్ ప్లాంట్ మీద ప్రతిపాదన వచ్చిన వెంటనే కూడా ఢిల్లీ వెళ్లి నివేదించాం. స్టీల్ ప్లాంట్ ను ఆంధ్రుల ఆత్మగౌరవ ప్రతీకగా చూడమన్నాం. అధికారంలో ఉన్న వైసీపీ కూడా దీనికి అండగా నిలబడాలి.

**సగటు మనిషి మంచి జడ్జిల వరకూ అందర్నీ బెదిరిస్తున్నారు**

ఎన్నికల ముందు పాదయాత్రలు చేసిన ముఖ్యమంత్రి.. ఇప్పుడు స్టీల్ ప్లాంట్ కోసం కూడా బయటకు రండి. పాదయాత్రలు చేయండి. వైసీపీ ప్రభుత్వానికి రాష్ట్ర ప్రయోజనాల పట్ల చిత్తశుద్ధి లేదు. ఈ పాలనలో ఏ వర్గమూ సుఖంగా లేదు. రైతులు, భవన నిర్మాణ కార్మికులు, ఎయిడెడ్ కళాశాల విద్యార్థులు, జాబ్ క్యాలెండర్ లేక యువత... ఇలా అన్ని వర్గాలను మోసం చేశారు. గద్దెనెక్కిన తర్వాత మాట్లాడడం లేదు. మనం మాట్లాడుదాం అంటే భయపెట్టే ప్రయత్నం చేస్తారు. గూండాగిరి చేస్తారు. సగటు మనిషి దగ్గర నుంచి సుప్రీం కోర్టు జడ్జిల వరకు ప్రతి ఒక్కరినీ బెదిరించడమే. దశాబ్దాల చరిత్ర ఉన్న టీడీపీ కూడా వారు దాడులు చేస్తే నిస్సహాయ స్థితికి వెళ్లిపోవడం రాష్ట్రంలో పరిస్థితులకు అద్దం పడుతున్నాయి. భవిష్యత్తులో జనసేన పార్టీ ప్రభుత్వం స్థాపించగలిగితే ఎమ్మెల్యే, ఎంపీ ఏ స్థాయిలో పని చేస్తారో చేసి చూపుతాం. జీవీఎంసీ ఎన్నికల కోసం విశాఖ ఉక్కును పరిరక్షిస్తామని గొంతులు చించుకుని మాట్లాడారు. అయ్యాక ముఖం చాటేశారు. అలాంటి నాయకులను చొక్కా పట్టుకుని నిలదీయకపోతే వారు మాట వినరు. 'ఇది ఒక కులం సమస్యో, వర్గం సమస్యో కాదు. రాష్ట్ర ప్రజలందరి సమస్య అంతా కలసి రావాలి. ప్రజలు వైసీపీని పాలించమని ఓటు వేశారు. ప్రజలు వాళ్లకు అధికారం ఇచ్చినప్పుడు మరో రెండున్నరేళ్లు వారిని భరించకతప్పదు. వాళ్లు రౌడీయిజం, గూండాయిజం చేసినా భరించాలి, బూతులు తిట్టినా భరించాలి. వాళ్లందరికి 2024 తర్వాత మనం సమాధానం చెబుదాం. ఈ పరిస్థితులన్నింటికీ ఆలోచించి ఓటు వేయకపోవడమే కారణం. ఓటు విలువ తెలియకుండా రూ. 2 వేలకు అమ్ముకోవడమే ఈ రోజు పడుతున్న ప్రతి కష్టానికీ కారణం.

**వాన చినుకు – ముత్యపు చిప్ప**

అన్ని కులాలకు సాధికారత రావాలి. కులాల వారీగా పదవులు ఇచ్చి నిర్ణయం తీసుకునే అధికారం ఇవ్వకుంటే అది నిష్ప్రయోజనం. జనసేన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని కులాలకు, వర్గాలకు సంపూర్ణ సాధికారత ఇస్తుంది. అన్ని సమస్యలపై అండగా నిలబడుతుంది. మేము డబ్బు పెట్టుబడిగా పెట్టి రాజకీయాల్లోకి రాలేదు. వైసీపీ నాయకుల్లా కేసులు ఉంటే అసలు రాజకీయాల్లోకి వచ్చే వాడినే కాదు. అలా చేస్తే ప్రజలకు ద్రోహం చేసిన వారిమవుతాం. దీక్షలో దామోదరం సంజీవయ్య గారి పుస్తకం చదివితే అందులో కొన్ని పదాలు నన్ను ఆకర్షించాయి. చినుకు వేడి పెనం మీద పడితే ఆవిరైపోతుంది. తామరాకు మీద పడితే ముత్యంలా మెరుస్తుంది. అదే ఆల్చిప్పలో పడితే ముత్యం అవుతుంది... నీ ఓటు చినుకు అయితే 2019లో ప్రజలు వైసీపీ అనే పెనం మీద వేశారు.. జీవితాలు కాలిపోయాయి. ఆవిరైపోయాయి. అలా మాడిపోయిన కుటుంబాల్లో కార్మికుల కుటుంబాలు కూడా ఉన్నాయి. జనసేన పార్టీకి ఓటు వేస్తే ముత్యంలా నిలబడుతుంది. మేము ఏ రోజు ప్రజాక్షేత్రం నుంచి పారిపోము. దశాబ్దాలుగా పెనవేసుకున్న వారసత్వ రాజకీయాల కారణంగా కొంత మందికే లబ్ది చేకూరుతోంది. అలా కాకుండా అణగారిన వర్గాలకు సాధికారతతో కూడిన అధికారం ఇవ్వాలి అంటే జనసేనకు ఓటు వేయాలి. దామోదరం సంజీవయ్య లాంటి మనుషుల్ని జనసేన ప్రేరణగా తీసుకుంటుంది. కాంగ్రెస్ నాయకుడు అయినా పార్టీలకు అతీతంగా ప్రజల కోసం నిలబడిన వ్యక్తి కాబట్టి ఆ మహనీయుడిని ప్రేరణగా తీసుకున్నాం. రాయలసీమ నుంచి ఎక్కువ మంది ముఖ్యమంత్రులు వచ్చారు. రెండేళ్ల కంటే తక్కువ కాలం పని చేసిన ముఖ్యమంత్రి వృద్ధాప్య ఫించన్, కార్మికులకు అండగా ఉండే పథకాలు, నీటిపారుదల పథకాలు ఎన్నో తీసుకువచ్చారు. అలాంటి వ్యక్తిని కూడా పట్టించుకోలేదు. రాయలసీమ నుంచి ఓ మహాత్ముడు వస్తే గుర్తింపు లేదు కర్నూలు రాజధాని అంటే ఎలా నమ్ముతాం? ఉత్తరాంధ్ర రాజధాని అంటే ఎలా నమ్ముతాం. చిన్న స్మారకం కట్టించలేని మీరా రాజధాని కట్టేది. జనసేన పార్టీ ప్రజల అండదండలు పొందుతుంది. మీరు ముఖ్యమంత్రిగా ఉండి రూ. కోటి విడుదల చేయలేకపోయారు. మీ వద్ద డబ్బు లేక కాదు మనసు లేదు. అణగారిన వర్గాలు ఎదగకూడదన్న ఆలోచనే స్మారక భవనం లేకుండా చేసింది. బీసీ కులాల తాలూకు సాధికారత పేరు చెబితే ఎన్టీఆర్ గుర్తుకు వస్తారు. అయితే ఆయన తర్వాత ఆ సాధికారత అలంకారప్రాయం అయ్యింది. బీసీలు, ఎంబీసీలు, మహిళలకు సాధికారత చూపాలన్నదే జనసేన ఆలోచనా విధానం.

**వైసీపీ ప్రతాపం అంతా జన సైనికుల మీదే**

దేశంలో ఉన్న వారసత్వ రాజకీయాలను ఒకే ఎన్నికతో పక్కన పెట్టిన వ్యక్తి నరేంద్ర మోదీజీ. వారసత్వం ఉన్న వ్యక్తులు మాత్రమే కాక మిగిలిన వారు రాజకీయాల్లోకి రావాలి. ప్రస్తుతం రాష్ట్రాన్ని నడుపుతున్న పెద్దలు వారసత్వం నుంచి వచ్చిన వారే. అయినా మీకు మాట్లాడే ధైర్యం లేదు. మా జనసైనికుల మీద మినహా పార్లమెంటులో మీ ప్రతాపం చూపలేరు. 22 మంది ఎంపీలు పార్లమెంటుకు కాఫీలు తాగి, వడలు తినడానికి వెళ్తున్నారా..? వైసీపీ ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యానికి హానికరం. అది అర్థం చేసుకుని 2024లో ప్రజలు జనసేన పక్షాన నిలబడాలి. లేకపోతే తర్వాత కష్టాలు వద్చాయంటే ఏం చేస్తాం. 151 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు కదా దౌర్జన్యం చేస్తాం అంటే చూస్తూ ఊరుకోం. మేము. సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్ ల వారసులం. మీ పాలసీలను బుద్ధిబలంతో, దౌర్జన్యాలను కండబలంతో ఎదుర్కొంటాం. రైతుల విషయానికి వస్తే మిర్చి పంటకు తామర పురుగు వచ్చిందని చెటుతున్నారు. పంట పక్వానికి రాకముందే లక్షల ఎకరాల్లో పంట వర్షాల పాలయ్యింది. తెలుగుదేశం పార్టీ హయాంలో నల్లి వచ్చింది. వీటి గురించి మాట్లాడే వ్యక్తులు లేరు. రైతులు నష్టపోతుంటే పట్టించుకునే నాథుడు లేడు. గోదావరి జిల్లాల్లో రైతులకు గిట్టుబాటు ధర కోసం దీక్ష చేసింది జనసేన పార్టీనే. సమస్య వచ్చినప్పుడు జనసేన కావాలి. ఓటు వేసేప్పుడు వైసీపీ అంటే పరిస్థితులు మారవు. 2024లో కొత్త ప్రభుత్వాన్ని తీసుకురండి. వైసీపీ చేసిన ప్రతి పనికీ వారి చేతే సమాధానం చెప్పిస్తాం. హామీలు, పాలసీల వ్యవహారంలో వైసీపీ మాటలకు అర్థాలే వేరు అన్నచందంగా ఉంటుంది. సంపూర్ణ మద్యపాన నిషేధం అన్నారు కొత్త బ్రాండ్లు తయారు చేసి అమ్మేశారు. నా సినిమాలు ఆపేసి ఆ ఆర్థిక మూలాల్ని కొడితే భయపడతాను అనుకున్నారు. అంత పంతానికి వస్తే ఏపీలో ఉచితంగా సినిమాలు వేసి చూపిస్తాం. ఆర్థిక మూలాల మీద కొట్టినంత మాత్రాన భయపడతామా? సినిమా టిక్కెట్ల అమ్మకంలో పారదర్శకత లేదంటున్నారు. మీ పరిపాలనలో పారదర్శకత ఉందా? ఉంటే కోర్టుల చుట్టూ ఎందుకు తిరుగుతారు? ఆ మాట అంటే బూతులు తిట్టేస్తారు. మీరు అమ్మే మందుకు పారదర్శకత ఉందా? అంతా క్యాష్ అండ్ క్యారీ. ఏడాదిలో రూ. 40 వేల కోట్ల సంపాదన అంట. మన డబ్బులు తీసుకుని మన ఆరోగ్యాలు పాడు చేసి మళ్లీ మనకే అమ్ముతున్నారు. రూ.700 పెట్టి మందుకొని రూ.5తో సినిమాకు వెళితే సంతోషమా? ఆంధ్రప్రదేశ్ లో

వైసీపీ ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి కనీసం ఒక్క ప్రాజెక్టుకు అయినా శిలాఫలకం వేశారా? 500 మంది సలహాదారులు ఉన్నారు. ఏమి ప్రయోజనం. స్టీల్ ప్లాంట్ ని ఎలా ఆపాలో తెలియదు. రాయలసీమలో వరదలు వచ్చాయి. కనీవినీ ఎరుగని రీతిలో వచ్చాయి. ఏడుకొండల వాడు కూడా వీరిని భరించలేకపోతున్నాడు. తిరుమల వైసీపీని వద్దనుకుంటోంది. సొంత జిల్లా కడప దారుణంగా నష్టపోతే చిన్న ప్రాంతానికి వెళ్లి నవ్వుతూ నమస్కరించి వచ్చేస్తే సరిపోతుందా? ప్రధాన మంత్రి నిజాయతీపరుడైన రాజకీయ నాయకుడు కాబట్టి కోవిడ్ లాంటి కష్టం వచ్చినప్పుడు ప్రజలంతా స్పందించి వేల కోట్లు ఇచ్చారు. అదే ప్రజలు వైసీపీకి ఇవ్వాలంటే ఆలోచించే పరిస్థితి. వీరి అవినీతి ప్రభుత్వం మీద నమ్మకం పోయేలా చేసింది. నీతి, పారదర్శకత ఉన్న నాయకుడు పాలకుడు కాకపోతే ప్రజల కూడా. స్పందించరు. సొంత జిల్లాలో న్యాయం చేయలేని ముఖ్యమంత్రి ఎక్కడో విశాఖలో ఉన్న స్టీల్ ప్లాంట్ పోతుంటే ఏం స్పందిస్తారు. వచ్చే రెండేళ్లలో ఈ ప్రభుత్వం మెడలు వంచాలంటే ప్రతి ఒక్కరూ మాట్లాడాలి. వైసీపీ కార్యకర్తలు మాట్లాడితే ఎదిరించండి. ధైర్యం లేని సమాజంలో మార్పు రాదు. పార్టీలుగా ముందుకు వస్తున్నాం. ప్రజా సంక్షేమం అనేసరికి జిల్లాలు, కులాలుగా విడిపోతున్నాం.

**బైబిల్ సూత్రాలు చదివి పాటించకపోతే ఎలా?**

అమరావతి రైతులకు కూడా అందుకే జై ఆంధ్ర అని నినాదించమని సలహా ఇచ్చాను. జై ఆంధ్ర అనకపోతే రాజధాని ఉద్యమం అన్ని జిల్లాలకు వెళ్లదు. స్టీల్ ప్లాంట్ మనందరిదీ అనే భావన ఉంది. ఇక్కడ కుల నిర్మూలన జరగకపోయినా కులాల మధ్య ఐక్యత తీసుకురావాలి. ఓ కులాన్ని వైసీపీ వర్గ శత్రువుగా ప్రకటించినప్పుడు తర్వాత వచ్చే వారు వైసీపీని వర్గ శత్రువుగా ప్రకటిస్తే పరిస్థితి ఏంటి? పొరుగు వారిని ప్రేమించమని బైబిల్లో చెబుతారుగా... బైబిల్ చదివి సూత్రాలు పాటించకుంటే ఎలా? దైవ సూత్రాలు ఆచరణలోకి తీసుకురాకుంటే ఎలా? జనసేన అది చేస్తుంది... మతాల గురించి ఎక్కువ మాట్లాడదు. నా మతాన్ని ఆరాధిస్తా... ఎదుటి మతాన్ని గౌరవిస్తాం. జనసేన మత రాజకీయం చేయదు. లోటుపాట్లు మాత్రమే చెబుతుంది. కేంద్ర ప్రభుత్వం రైతులకు ఉపయోగపడే విధంగా పాలసీ తీసుకువస్తే హర్యానా, పంజాబ్ రైతులు వ్యతిరేకించారు. రైతులకు, మంచిచేసేదే అయినా, రైతులకు నచ్చనప్పుడు మోదీ దాన్ని వెనక్కి తీసుకున్నారు. క్షమాపణ కూడా చెప్పారు. వైసీపీ వారు చేసిన తప్పును సరిదిద్దుకోరు. అది బరితెగించినతనం. రెండు వేలు ఇస్తే ఓట్లు కొనేసుకోవచ్చన్న భావనే అందుకు కారణం.

**రైతు సదస్సులు నిర్వహిస్తాం**

దామోదరం సంజీవయ్యలా ప్రతి గ్రామం నుంచి సామాన్యులు రాజకీయాల్లోకి రావాలన్నదే జనసేన లక్ష్యం. అధికారం అందరి చేతుల్లో ఉండాలని కోరుకుంటున్నాను. భవిష్యత్తులో రైతుల సమస్యల మీద ప్రత్యేకంగా సదస్సు ఏర్పాటు చేసి ఖచ్చితంగా మాట్లాడుతాం. రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపులో ఉన్నాయా? లా అండ్ ఆర్డర్ వ్యవహారంలో ఆంధ్రప్రదేశ్ ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాలను మించిపోయింది. ఎమ్మెల్యేలే రౌడీయిజం చేసే పరిస్థితి వచ్చింది. పాలకులే బూతులు తిడతారు. దూషణలకు దిగుతారు. శాసనసభ సాక్షిగా ప్రతిపక్షనేతను ఆయన సతీమణిని తిడితే మహిళలకు రక్షణ ఎక్కడ ఉంటుంది. చట్టసభల్లో బూతులే శాసనాలుగా మారిపోయాయి. 2024లో జనసేన పార్టీ చేతికి శాంతి భద్రతలు అప్పగించండి. ఆడబిడ్డ వైపు కన్నెత్తి చూడాలంటే భయపడే పరిస్థితులు తీసుకువస్తాం" అన్నారు. అంతకు ముందు సాయంత్రం 5 గంటలకు విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాటానికి సంఘీభావంగా చేపట్టిన పవన్ కళ్యాణ్ దీక్షను విరమిందారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన దీక్ష సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. విశాఖ ఉక్కు పరిరక్షణ సమితి సభ్యులు వెంకట్రావు, కేఎస్ఎన్ రావు, రామ్మోహన్ రావు, పితాని భాస్కరరావులు పవన్ కళ్యాణ్ చేత దీక్ష విరమింప చేశారు. దీక్ష అనంతరం కృష్ణా జిల్లా, పామర్రు నియోజకవర్గానికి చెందిన దోవారి పవిత్ర, గుంటూరు నగరానికి చెందిన వ్యాపారవేత్త నేరెళ్ల సురేష్ లు జనసేన పార్టీలో చేరారు. పవన్ కళ్యాణ్ వారికి కండువా కప్పి స్వయంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ దీక్షా కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శులు, పీఏసీ సభ్యులు, జిల్లాల అధ్యక్షులు, రాష్ట్ర జిల్లా కార్యవర్గం సభ్యులు, నియోజకవర్గాల ఇంచార్జులు తదితరులు పాల్గొన్నారు.

### విశాఖ ఉక్కుపై రాష్ట్ర ప్రభుత్వం

## కేంద్రాన్ని నిలదీయండి ?

(రెండో పేజీ తరువాయి)

వైసీపీ నాయకులకు మా జనసైనికుల హెచ్చరిక మాకు బూతులు మాట్లాడటం చేతకాక కాదు. మేము విలువలతో కూడిన రాజకీయాలు చేస్తున్నామన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై విమర్శలు చేయడం మాని ప్రజా సమస్యలను పరిష్కరించాలని అరుణ కోరారు.

## చెరుకు రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలి

(రెండో పేజీ తరువాయి)

దీంతో కంగారుపడ్డ రైతులు ఈరోజు ఉదయాన్నే రాష్ట్ర ప్రచార కార్యదర్శి బాబు పాలూరుకి ఫోన్ చేయడం జరిగిన విషయం చెప్పడం జరిగింది. వెంటనే బాబు స్పందించి మీకు మేము అండగా ఉంటామని చెప్పి బొబ్బిలి రూరల్ సిఐ ఆఫీస్ వద్దకు రైతులతో కలిసి వెళ్లి మాట్లాడారు. తర్వాత ప్రెస్ మీట్ పెట్టి రైతుల ఆవేదనను మీడియా ముందు చెప్పమని రైతులకు అవకాశం ఇచ్చిన తర్వాత మీడియాతో బాబు కూడా మాట్లాడం జరిగింది. బాబు మాట్లాడుతూ ఆరోజు బొత్స సత్తిబాబు నిరసన చేసింది రైతులు కాదు జనసేన రైతు సంఘాలు డబ్బులు ఇచ్చి తెచ్చుకున్న వాళ్ళు అని చెప్పి అన్నారు. మరి ఈ రోజు రైతులు పైన ఏ విధంగా కేసులు పెడతారని మీడియా ముఖంగా నిలదీశారు. మీకు మీ ప్రభుత్వానికి సినిమా టికెట్లు రేట్లు గురించి మద్యం రేట్లు గురించి ఉన్న ఆసక్తి రైతుల పట్ల ఎందుకు ఉండట్లేదు అని ధ్వజమెత్తారు. అలాగే రైతులకు మేము ఎప్పటికీ అండగా ఉంటాం అన్నారు.

# విశాఖ ఉక్కుపై ప్రభుత్వం నోరు విప్పాలి !

- జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కి రాజకీయ ప్రయోజనాల కన్నా రాష్ట్ర ప్రయోజనాలు ఎక్కువ.
- మెప్పు కోసమే అంబటి రాంబాబు కులాన్ని దూషిస్తున్నారు
- విమర్శలు అపి స్టీల్ ప్లాంట్ పై అంబటి రాంబాబు స్పందించాలి
- హోం శాఖ మంత్రి సుచరిత మనస్సాక్షి తో స్పందించాలి
- కేవలం ప్రచారం కోసం దళిత మహిళకు హెూంశాఖ కేటాయించారు.
- అధికారమంతా సజ్జల రామకృష్ణారెడ్డి చేలయించడం వాస్తవం కాదా?
- జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, విజయవాడ నగర అధ్యక్షుడు పోతిన మహేష్




**విజయవాడ, (జనస్వరం) :** విశాఖ ఉక్కుపై ప్రభుత్వం నోరు విప్పాలని జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, విజయవాడ నగర అధ్యక్షుడు పోతిన మహేష్ అన్నారు. సోమవారం జనసేనపార్టీ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ పై పోరాడతారా లేక పారిపోతారో వైసీపీ నాయకులు సమాధానం చెప్పాలని, ఢిల్లీలో రగ్గులు కప్పుకొని పార్లమెంట్ లో పోరాడకుండా దాక్కుంటారా..? అని ఎద్దేవా చేశారు. పార్లమెంటు సమావేశాలకు వీళ్లు మొక్కుబడిగా వెళ్తున్నారని, ప్రజా సమస్యలు, ప్రజల భావోద్వేగాలతో పని లేదన్నారు. తాడేపల్లి స్క్రిప్ట్ ప్రకారం పార్లమెంటులో నటిస్తారని, ప్రతి సెషన్‌లో ప్రతిసారి ప్రధాని మోదీ దగ్గరకు విజయసాయి రెడ్డి వెళ్లి ఒక ఫోటో తీసుకొని వస్తారే తప్ప రాష్ట్రం గురించి మాట్లాడరని, వెళ్లి ఏమి అడుగుతారో అందరికీ తెలుసని, ఏపీ ప్రజలను మోసం చేసేలా హామీలు ఇచ్చి వైసీపీ గెలిచిందని, 5 కోట్ల ప్రజల ఆత్మగౌరవం విశాఖ ఉక్కు అని అన్నారు. పవన్ కళ్యాణ్‌కి రాజకీయ ప్రయోజనాల కన్నా రాష్ట్ర ప్రయోజనాలు ఎక్కువ అని తెలిపారు. మోసం, మాయ, దగా తెలియవు పోరాడటం మాత్రమే తెలుసని అన్నారు. లెక్కలు వేసికొని పోరాడతున్నట్లు నటించడం జగన్ కి మాత్రమే చెల్లిందన్నారు. అఖిల పక్షం వేసే దమ్ముందా..?, రాష్ట్ర ప్రయోజనాల కోసం కలసి పోరాడడం అంటే పారిపోతున్నారని అన్నారు. అంబటి రాంబాబు అనే ఒక ఎమ్మెల్యే జగన్ మెప్పు కోసం కులాన్ని దూషించారని, అతనొక కుల ద్రోహి అని, ప్రపంచంలో ఎవరు అతనిలాగా ఫోన్లో మాట్లాడలేరని, అలాంటి సంస్కార హీనులు కూడా తమ పార్టీ అధ్యక్షులు గురించి మాట్లాడుతున్నారని, మంత్రి వర్గ విస్తరణలో స్థానం ఉంటుందని ఆశ పడి ఓవర్ యాక్టింగ్ చేస్తున్నారని అన్నారు. పవన్ పై విమర్శలు అపి స్టీల్ ప్లాంట్‌పై స్పందించాలని, మీ హావభావాలు చూసిన వారందరూ మీరు నాయకుడిగా కన్నా నాటక రంగంలో బాగా రాణిస్తారని, మీ సత్తెనపల్లి నియోజకవర్గంలో ఈ రెండున్నర సంవత్సరాలలో సాధించిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని కోరారు. హెూం శాఖ మంత్రి సుచరిత మనస్సాక్షితో స్పందించాలని కోరారు. కేవలం ప్రచారం కోసం దళిత మహిళకు హెూంశాఖ కేటాయించి హెూం శాఖకు సంబంధించిన అధికారమంతా సజ్జల రామకృష్ణారెడ్డి చెలాయించడం వాస్తవం కాదా అని ప్రశ్నల వర్షం కురిపించారు. హెూంగార్డును కూడా నియమించే అధికారం లేని హెూంశాఖకు సూచరితని మంత్రిని చేసిందీ కేవలం ప్రచారం కోసం మాత్రమేనని, ప్రారంభోత్సవాలు శంకుస్థాపన కూడా గుంటూరు జిల్లాలో సజ్జల రామకృష్ణారెడ్డి చేయడం వాస్తవం కాదాని అడిగారు. ఆ కార్యక్రమాలకు మీరు హాజరు కాకపోవడం వాస్తవం కాదాని, మీ మనస్సాక్షి తో ఒక సారి సీఎంని ప్రశ్నించాలని, విశాఖ ఉక్కు ప్రైవేటు పరం చేయొద్దని, రాజధాని అమరావతిగానే ఉండాలని, రైతులకు నష్టపరిహారం సకాలంలో చెల్లించాలని పవన్ కళ్యాణ్ పోరాడుదాం.. ఉద్యమించడం.. వారు చేస్తున్న తప్పా అని అడిగారు. హెూం మంత్రి సుచరిత స్పందించాలని మహేష్ డిమాండ్ చేశారు.

# ప్రజలకు అండగా నిలిచేది ఒక్క జనసేనానే!

### జనసేన నాయకులు బండారు శ్రీనివాసులు



**తూర్పుగోదావరి, (జనస్వరం) :** తూర్పు గోదావరి జిల్లా, కొత్తపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంఛార్జ్ బండారు శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజల కోసం ఏ సమస్య వచ్చినా ప్రజల తరపున పోరాడడానికి జనసేనాని పవన్ కళ్యాణ్ ప్రజల హృదయాల్లో జనసేనాని ఒక నమ్మకమైన నాయకుడుగా నిలిచారని, ఒక ఆదర్శవంతమైన పరిపాలనా దక్షత ఉన్న నాయకుడిగా, రేపటి తరాల యువత భవిష్యత్తు కు బంగారు బాటలు వేసే ఆశాదీపంగా అంచలంచెలుగా రాష్ట్ర ప్రజల అందరి హృదయాలలోనూ, అన్ని వర్గాల, అన్ని కులాల వారి హృదయాలలో సుస్థిర స్థానాన్ని పొంది ఉన్నారని, ఏ కష్టం రాకుండా ప్రజలను కాపాడగలిగే ఏకైక నాయకుడు, నమ్మక మైన నాయకుడిగా, ఒక జనసేనాని పవన్ కళ్యాణ్ మాత్రమేనని, రేపటి తరాల భవిష్యత్తుకు బంగారు బాటలు పడాలంటే కచ్చితంగా జనసేన పార్టీ అధికారంలోకి 2024 కు జనసేనానిని ముఖ్యమంత్రిగా చేయాలని, ఒక్క అవకాశం జనసేనానికి ఇస్తే, రాష్ట్ర భవిష్యత్తును సరైన మార్గంలో నడిపించగలరని, అవినీతి అసమర్థ పాలన లేకుండా, ఈ రాష్ట్రానికి దశ దిశ మార్చగలరని, ప్రముఖ జనసేన నేత కొత్తపేట నియోజకవర్గ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలకు సేవే కాదు, ప్రజలను చైతన్యవంతు లుగా చేసి జనసేనాని ఆశయాలను ప్రజల హృదయాలలోకి తీసుకువెళ్లాలని జనసైని కులకు ఈ సందర్భంగా బండారు శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

### మానవత్వం చాటిన కర్నూలు జిల్లా జనసేనపార్టీ ప్రధాన లీగల్ కార్యదర్శి మధుసూదన్



**ఆళ్లగడ్డ, (జనస్వరం) :** మానవత్వానికి పర్యాయపదం సేవా గుణానికి నిజమైన నిర్వచనం ఆపదలో ఉన్న వారికి తక్షణ సాయం అందించడం ఏకైక లక్ష్యంతో నిర్విరామంగా కృషి చేస్తూ అన్ని వర్గాల ప్రజల నుంచి విశేష ప్రశంసలు అందుకుంటున్న సీనియర్ న్యాయవాది జనసేన జిల్లా ప్రధాన లీగల్ కార్యదర్శి దాది రెడ్డి మధుసూదన్. చాగలమర్రి మండలం ముత్యాలపాడుకు చెందిన నడివీధి రాజమ్మ కొన్ని సంవత్సరాల నుండి ముత్యాలపాడు బస్టాండ్‌లో అనాధగా ఉండేది. ఆమెకు ఎవరి సహకారం లేకపోవడంతో ఒంటరిగా బస్ స్టాప్ లోనే ఉంటూ జీవనం సాగిస్తూ ఉండేది. ఈ విషయాన్ని గమనించిన చక్రవర్తుల పల్లె గ్రామానికి చెందిన జనసేన నాయకుడు సుబ్బయ్య, దాది రెడ్డి మధుసూదన్ తెలపగా స్పందించిన ఆయన మానవతా దృక్పథంతో ఆళ్లగడ్డ పట్టణంలో సత్య రూరల్ నిరాశ్రయుల వసతి గృహం నిర్వాహకుడు ప్రదీప్‌తో సంప్రదించి, ముత్యాలపాడు నుండి తన వాహనంలోనే రాజమ్మ ను వెంట తీసుకొని వచ్చి నిరాశ్రయుల వసతి గృహంలో చేర్పించారు. ఆమెకు సంబంధించి వస్త్రాలు అందజేసి మానవత్వానికి నిర్వచనంగా దాది రెడ్డి మధుసూదన్ నిలిచారు. ఈ సందర్భంగా పలువురు ఆయనను ప్రశంసించారు. అలాగే చక్రవర్తుల పల్లె జనసేన నాయకుడు సుబ్బయ్య, మడ్డీ దిలీప్ కుమార్ ప్రసంగి, ఆదాం, ముత్యాలపాడు గ్రామానికి చెందిన వీరందరినీ గ్రామానికి చెందిన పలువురు అభినందించారు.

# సీపీఎస్ విధానం వెంటనే రద్దు చేయాలి

### అనంతపురం జిల్లా జనసేనపార్టీ ఉపాధ్యక్షులు లాయర్ జయరామిరెడ్డి



**అనంతపురం, (జనస్వరం) :** APCPSUS అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో వజ్ర సంకల్ప దీక్షకు అనంతపురం జనసేన పార్టీ తరపున మద్దతు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు లాయర్ జయరామి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాదయాత్ర సమయంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లు కు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తి నిర్లక్ష్యం వహిస్తూ ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక, పెన్షనర్లు జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని అనంతపురం జిల్లా జనసేనపార్టీ ఉపాధ్యక్షులు లాయర్ జయరామిరెడ్డి గారు ఆవేదన వ్యక్తంచేశారు. అలాగే సీపీఎస్ విధానం వెంటనే రద్దు చేయాలని, రెండున్నర సంవత్సరాలుగా పెండింగులో ఉన్న 8 డీఏ లను విడుదల చేయాలని, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లు కు ఇచ్చిన హామీలను అమలు చేసి మాట నిలబెట్టుకోవాలని ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి హితవు పలికారు. హామీలు అమలు చెయ్యకపోతే ఆందోళన, నిరసన కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపడతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి, ప్రధాన కార్యదర్శులు పార్టీ చంద్రశేఖర్ కుమ్మర నాగేంద్ర, జనసేన నాయకులు విశ్వనాథ్ జనసేన, సంతోష్ దేవన, ధరాజ్ భాష, ఆకుల అశోక్ జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

### పారిశుద్ధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణీ

**తాడేపల్లి, (జనస్వరం) :** తాడేపల్లి మండలంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ ఆశయాలు మేరకు చిల్లపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తాడేపల్లి మండల అధ్యక్షుడు దాసరి శివ నాగేంద్ర గారు పారిశుద్ధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు. పాతూరు, చిరావూరు, గుండిమెడ మేల్లంపూడి, పారిశుద్ధ్య కార్మికులకు చలికాలం దృష్టిలో పెట్టుకొని దుప్పట్లు పంపిణీ చేశారు. పారిశుద్ధ్య కార్మికులు గురించి దాసరి శివా నాగేంద్ర మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు దేవుళ్ళని, అందరూ తోచిన సహాయం చేయాలని కొనియాడారు. ఇప్పటివరకు ఏడు గ్రామాలు పారిశుద్ధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు. తాడేపల్లిలో ఉన్న మిగతా గ్రామాలు కు పారిశుద్ధ్య కార్మికులు అందరికీ దుప్పట్లుపంపిణీ చేస్తామని తెలిపారు.

## జనసైనికుడికి ఆర్థిక సహాయం



**చిత్తూరు (జనస్వరం) :** పీలేరుకు చెందిన జన సైనికుడు మస్తాన్ రోడ్డు ప్రమాదంలో అతని కాలు తీసివేయడంతో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న అతనికి జనసేన ఎన్నారై సేవాసమితి కువైట్ వారు ఆర్థిక సహాయం అందించారు. ఆ సంస్థ అధ్యక్షులు రాచంద్ర నాయక్ ఆధ్వర్యంలో మస్తాన్ కు 25 వేల రూపాయలు ఆర్థిక సహాయం, మెడికల్ కిట్ మరియు నిత్యావసర వస్తువులు అందించడం జరిగింది. రామచంద్ర నాయక్ మాట్లాడుతూ ఎక్కడ సమస్య ఉంటే అక్కడ జనసేన గుర్తుకు రావాలి అని మా అధ్యక్షులు వారి అన్న మాటలకు ఈ సహాయమే ఉదాహరణని మస్తాన్‌కి అన్నివేళలా తోడుగా జనసేన పార్టీ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా దామోదర్ నాయుడు, జనసేన నాయకులు కలప రవి, మున్నా గౌష్, గజేంద్ర, చిరంజీవి, చిరు, పవన్ శివా, దిలీప్ కుమార్, కేశవ మహేష్, షఫీ అఖిల్, మెహన్ జనసైనికులు పాల్గొన్నారు.

# ఆదివాసి భాష విద్యా వలంటీర్లను ప్రభుత్వం రెన్యువల్ చేయాలి

### జనసేన నాయకులు సాయి బాబా, దురియా

**అరకు, (జనస్వరం) :** అరకు నియోజకవర్గములో ఆదివాసి విద్య అభివృద్ధి కోసం నియమించిన ఆదివాసి భాష విద్యా వాలంటీర్లను ప్రభుత్వం తక్షణమే రెన్యువల్ చేయాలని జనసేన పార్టీ నాయకులు సాయి బాబా, దురియా, సన్యాసిరావు, తదితరులతో మంగళవారం సమావేశమయ్యారు. అనంతరం ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ ఏజెన్సీలో మాతృ భాషలో భాగంగా విద్యార్థి విద్యార్థులకు విద్యాబోధనకు గత ప్రభుత్వ హయాంలో ప్రాధాన్యం ఇచ్చాయని, ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం నేటికి ఆదివాసి భాష విద్యా వాలంటీర్లను రెన్యువల్ చేయకపోవడంతో, ఒక పక్క ఆదివాసి విద్యార్థినీ విద్యార్థులు విద్యకు ఆమడ దూరంలో ఎదుర్కొనే పరిస్థితి నెలకొంటుందని, మరోపక్క ఆదివాసి భాష వాలంటర్లు రెన్యువల్ కాకపోవడంతో కుటుంబ పోషణ లేక తల్లడిల్లే పరిస్థితి ఎదుర్కొంటున్నారని, దీనిపై ప్రభుత్వం పునరాలోచించాలని ఈ సందర్భంగా జనసేన పార్టీ ప్రభుత్వానికి డిమాండ్ చేయడం జరిగింది. ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా, సి ఆర్ టి లను రెన్యువల్ చేయకుండా ఉండడం వలన ప్రాథమిక పాఠశాలలోని సుమారు నాలుగు వేల మంది చిన్నారులు విద్యకు దూరం అవుతున్నారని, విద్యార్థులకు ప్రాథమిక విద్య పునాది అనే విషయాన్ని ప్రభుత్వం విస్మరించిందని, ఇటువంటి ధోరణి ప్రభుత్వం విడనాడాలని ప్రభుత్వానికి సూచించారు. ఆదివాసి భాష విద్యా వాలంటీర్లు పాడేరు ఐటీడీఏ ప్రాంగణంలో రిలే నిరాహార దీక్షలు



చేపడుతున్న ప్రభుత్వానికి కనీసం చీమకుట్టినట్లు కూడా అనిపించలేదా ? అని ఈ సందర్భంగా ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఇప్పటికైనా ప్రభుత్వము మీ కళ్ళు తెరవండి, ఆదివాసి భాష విద్య వాలంటీర్ల సమస్యను పరిష్కరించేందుకు ముందుకు రండి అని, లేనిపక్షంలో రానున్న రోజుల్లో సరైన సమయంలో మీకు బుద్ధి చెప్తారని ఈ సందర్భంగా ప్రభుత్వానికి సూచించారు. ఆదివాసి భాష విద్య వాలంటీర్లను పాడేరు ఐటిడిఎ లో ప్రాంగణంలో చేస్తున్న రిలే నిరాహార దీక్షకు జనసేన పార్టీ తరఫున సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు, ఆటో యూనియన్ నాయకులు, కొండల రావు, తులసి రామ్, సింహాద్రి, రాజ్ కుమార్, అప్పన్న, బాబురావు, అప్పారావు, రఘువరన్, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులను మోసం చేసిన రాష్ట్ర ప్రభుత్వం

### అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ జయరామిరెడ్డి



**అనంతపురం, (జనస్వరం) :** ప్రభుత్వ ఉద్యోగుల్ని, కాంట్రాక్ట్ ఒప్పంద ఉద్యోగుల్ని వైసీపీ ప్రభుత్వం నిలువునా ముంచేసిందని.. సీపీఎస్ అంటే ఏంటో ముఖ్యమంత్రికి కాకముందు తెలియదనే పేర్కొనడం హాస్యాస్పదమని జనసేన జిల్లా ఉపాధ్యక్షులు లాయర్ జయరామిరెడ్డి విమర్శించారు. గతంలో చంద్రబాబు నాయుడు విధివిధానాలకి, ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి విధి విధానాలకి తేడా ఏమి కనబడడం లేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు పట్ల ఇద్దరూ ఒకే విధంగా నడుచుకుంటున్నారని హామీలు ఇవ్వడం, మోసం చేయడం ఈ రెండు పార్టీల విధానమని స్పష్టం అయింది అన్నారు. ప్రభుత్వాన్ని నడిపించే ఉద్యోగులకు జీతభత్యాలు ఇచ్చేందుకు ఆలోచిస్తున్న ముఖ్యమంత్రి ప్రభుత్వ సలహాదారులకు మాత్రం అప్పనంగా లక్షలకు లక్షలు దారపో యటాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. ప్రభుత్వం ఉద్యోగుల పట్ల సానుకూలంగా స్పందించాలని వారికి హక్కుగా ఉన్న పీఆర్సీ విషయంలో అన్యాయం చేస్తే సహించే ప్రసక్తి లేదన్నారు. తాను అధికా రంలోకి వస్తే వారంలోపే సీపీఎస్ రద్దుచేస్తానని నమ్మబలికిన ముఖ్య మంత్రి సీపీఎస్ ఉద్యోగులకు సమాధానం చెప్పాలని జనసేన జిల్లా ఉపాధ్యక్షులు జయరామిరెడ్డి డిమాండ్ చేశారు.

## హర్షవర్ధన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ తైక్వాండో శిక్షణ గోడ పత్రికను ఆవిష్కరణ



**అరకు, (జనస్వరం) :** అరకు వెలి మండలంలో హర్షవర్ధన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ తైక్వాండో శిక్షణ గోడ పత్రికను జనసేనపార్టీ అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి మాదాల శ్రీరాములు, కోచ్ కొర్ర బంగారాజు ఆవిష్కరించడం జరిగింది. అరకు వెలి శ్రీ వెంకటేశ్వర కల్యాణ మండపంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాదాల శ్రీరాములు మాట్లాడుతూ తైక్వాండో శిక్షణ తరగతులు శ్రీ వెంకటేశ్వర కల్యాణ మండపంలో రేపటి నుండి నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్టు కోచ్ కొర్ర బంగారాజు తెలిపారు. అదే విధంగా శిక్షణ తరగతులలో ఆత్మ రక్షణ విద్య? క్రమశిక్షణ? మర్యాదలు? ఏకాగ్రత ? ఆరోగ్య విలువ లు ? నేర్పింపబడుతుందని వారు తెలిపారు. విద్యార్థులకు మార్షల్ ఆర్ట్స్ చాలా అవసరం గనుక అందరూ నేర్చుకోవాలి. శిక్షణ తీసుకొని ఉన్నత స్థాయిలో పేరు పొందాలని విద్యార్థులకు సూచించడం జరిగింది. విద్యా ర్థులకు వ్యయమాంతో పాటు ఇలాంటి తైక్వాండో శిక్షణ తీసుకుంటే చాలా మంచిదని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు అరకు ప్రాంతం లో నిర్వహించడం అభినందనీయమని కోచ్ కొర్ర బంగారాజుని అభినం దించారు. ఈ శిక్షణ తరగతులు విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ అరకు మండల నాయకులు అల్లంగి రామకృష్ణ, కోచ్ కొర్ర బంగార్రాజు, చీఫ్ కోచ్ ప్రకాష్, గెమ్మెలి శివకుమార్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## దెందులూరు నియోజకవర్గంలో జనసేన నాయకులు ఆత్మీయ సమావేశం



**దెందులూరు, (జనస్వరం) :** దెందులూరు నియోజకవర్గం బాపిరాజు గూడెం గ్రామం జనసేన పార్టీ కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం జరిగింది. జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు కోటికలపూడి గోవిందరావు గారి ఆదేశాల మేరకు మట్టా సుధాకర్, మట్టా రంగబాబు(నడిపల్లి గ్రామం) మరియు యాళ్ళ వెంకటేశ్వరరావు (బాపిరాజుగూడెం గ్రామం) గార్ల నేతృత్వంలో జనసేన పార్టీ కార్యకర్తల సంయుక్త సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నాయకులకు, జన సైనికులకు భవిష్యత్తు కార్యాచరణ మరియు పార్టీ బలోపేతం చేయటానికి చేయవలసిన కార్యక్రమలు తెలుపుతూ సమావేశంలో పాల్గొన్న వారి సలహాలు %ం% సూచనలు తీసుకుంటూ కొఠారు ఆదిశేషు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కొఠారు ఆదిశేషు గారితో పాటు ఏలూరు జనసేనపార్టీ నగరాధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్, పార్టీ నాయకులు మట్టా సుధాకర్, మట్టా రంగబాబు, బాపిరాజుగూడెం గ్రామ నాయకులు యాళ్ళ వెంకటేశ్వరరావు, చింతలపూడి కొండలు, చింతలపూడి దామోదరరావు, పుప్పాల రామకృష్ణ, పుప్పాల మునేశ్వరరావు, యాళ్ళ సుధాకర్ మరియు జనసేన కార్యకర్తలు, జనసైనికులు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక నిర్ణయాలు మానుకోండి?

### ప్రకాశం జిల్లా జనసేనపార్టీ కార్యదర్శి కళ్యాణ్ ముత్యాల



**ఒంగోలు, (జనస్వరం) :** సినిమా టికెట్ల రేట్లు తగ్గిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబరు 35ను హైకోర్టు రద్దు చేయడం జగన్‌రెడ్డి ప్రభుత్వానికి చెంపపెట్టు అని జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కళ్యాణ్ ముత్యాల అన్నారు. మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా హైకోర్టు తీర్పుపై హర్షం వ్యక్తం చేశారు. మూడేళ్ళు జగన్మోహన్‌రెడ్డి పాలనలో అన్నీ ప్రజా వ్యతిరేక నిర్ణయాలే అన్నారు. ఉన్నతమైన న్యాయస్థానాలు చీవాట్లు, మొట్టికాయలు వేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ తీరు మారడం లేదన్నారు. ప్రజలు అనేక సమస్యలతో సతమతమౌతుంటే, జగన్ రెడ్డి మాత్రం నియంత పాలన సాగిస్తున్నారన్నారు. అన్నీ పథకాలు అవినీతి మయం, అభివృద్ధి శూన్యం, రహదారులు, రోడ్లు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఇలా ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కోర్టు తీర్పులుతోనైన బుద్ధి తెచ్చుకోవాలని సూచించారు. లేద ంటే ప్రజాక్షేత్రంలో దోషులుగా నిలబడక తప్పదని కళ్యాణ్ ముత్యాల హెచ్చరించారు.

## పంట పొలాలను పరిశీలించిన ఆత్మకూరు నియోజకవర్గ జనసేనపార్టీ ఇంఛార్జ్ నలిశెట్టి శ్రీధర్

**ఆత్మకూరు, (జనస్వరం) :** నెల్లూరు జిల్లాలో స్థానిక జనసైనికులు, రైతు సోదరులతో కలిసి ఆత్మకూరు నియోజకవర్గ ఇంఛార్జ్ నలిశెట్టి శ్రీధర్ అనంతసాగరం మండలం మంగుపల్లి గ్రామంలో ముంపుకు గురైన పంట పొలాలను సందర్శించడం జరిగింది. సోమశిల వరద తగ్గినప్పటికీ, అనంతసాగరం మండలంలోని గోవిందంపల్లి, పాతాళ పల్లి, మంగుపల్లి, గౌరవరం, ముస్తాపురం, కామిరెడ్డిపాడు, చిలకల మర్రి గ్రామాలకు చెందిన సుమారు రెండు వేల ఎకరాల పొలాలు ఇప్పటికీ ముంపులోనే ఉండడం ఎంతో శోచనీయం. ఆ గ్రామాలకు చెందిన రైతులతో మాట్లాడగా, ఎప్పుడూ మా పొలాలు ఇటువంటి ముంపునకు గురి కాలేదని పేర్కొనడం జరిగింది. ఈ ముంపుకు కారణం ఇటీవల అనంతసాగరం అలుగుకట్ట ఎత్తు పెంచడమేనని రైతులందరూ ముక్తకంఠంతో పేర్కొనడం జరిగింది. అనంతసాగరం చెరువు అలుగు కట్ట ఎత్తు పెంచడం వల్ల ముక్కాలు



టిఎంసి కెపాసిటీ కలిగిన చెరువులో మూడు, నాలుగు టీఎంసీల నీటిని నిల్వ చేసే వీలు కల్పించడం జరిగింది. అనంతసాగరం చెరువు కెపాసిటీకి మించి నీరు నిల్వ చేయడం వలన ఈ నీరంతా కేతామన్నేరు వాగులోనికి చేరి త ద్వారా ఈ ఏడు గ్రామాలకు చెందిన పొలాల్లోకి చేరడం జరిగింది. ఇప్పటికైనా అటు కలెక్టర్ గారు గానీ లేదా ఇరిగేషన్ అధికారులు గానీ రీ సర్వే జరిపించి వాస్తవాలను తెలుసుకొని, 7 గ్రామాలకు చెందిన రెండు వేల ఎకరాల పొలాలు ముంపునకు గురికాకుండా అనంతసాగరం చెరువు యొక్క అలుగు కట్ట ఎత్తు తగ్గించాలని స్థానిక రైతాంగం తరఫున జనసేన పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. లేనిపక్షంలో రైతులతో కలిసి న్యాయపరమైన పోరాటానికి, వీధి పోరాటానికి, జనసేన పార్టీ సిద్ధమని ఈ సందర్భంగా ప్రభుత్వానికి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు, రైతులు పాల్గొన్నారు.

## 'జనంలోకి - జనసేన'లో భాగంగా గ్రామాల్లో పర్యటించిన అరకు జనసేన నాయకులు



**అరకు, (జనస్వరం) :** అరకు నియోజకవర్గం అనంతగిరి మండలం కొండిబా పంచాయతీ పరిధిలో గల కపటి వలస గ్రామంలో జనసేన మాటలు జనంలోకి తీసుకెళ్లాలని భాగంగా జనసేన పార్టీ నాయకులు సాయిబాబా, సన్యాసిరావు ఆధ్వర్యంలో బుధవారం ఆయా గ్రామంలో పర్యటించడం జరిగింది. ముందుగా గిరిజనులతో సమావేశమై జనసేన మాటలు వారి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఈ సందర్భంగా సాయిబాబా, సన్యాసిరావు మాట్లాడుతూ రాష్ట్రంలో వైయస్సార్ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలు వ్యవహరిస్తుందని, రాష్ట్రంలో రాక్షస పాలన వ్యవహరిస్తుందని దీనికై రానున్న రోజుల్లో గిరిజనులు అందరు కూడా వ్యతిరేకించాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని ప్రజలకు సూచించారు. దీనికి ముందుగానూ జనసేన పార్టీ విధి విధానాలు, రాష్ట్రంలో ప్రజలు ప్రతిపక్షం హోదాలు లేనప్పటి కూడా నిత్యం ప్రజా శ్రేయస్సే నా లక్ష్యం అంటూ జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రజా సమస్యలపై ఎదురొడ్డి నిలబడుతూ ఆంధ్ర రాష్ట్ర ప్రజల కోసం పోరాటం చేస్తున్నారని, కావున ప్రతి ఒక్క గిరిజనులు జనసేన పార్టీని ఆదరించాలని గిరిజనులకు సూచించారు. ప్రభుత్వాలు మారిన గిరిజనుల బతుకులు మారలేదని, రానున్న రోజుల్లో పాలకులకు బుద్ధి చెప్పే రోజు వస్తుందని, దానికి మీరు అందరూ సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు రామచందర్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## బస్సు ప్రమాదంలో గాయపడ్డ వారిని పరామర్శించిన చింతలపూడి జనసేనపార్టీ ఇంచార్జ్



**జంగారెడ్డిగూడెం, (జనస్వరం) :** జంగారెడ్డిగూడెం మండలం వేగవరం గ్రామ పంచాయతీ జల్లేరు బీసీ కాలనీ దగ్గరలో ఉన్న జల్లేరు వాగులో బ్రిడ్జి పై నుండి భద్రాచలం నుండి జంగారెడ్డిగూడెం వస్తున్న పల్లెవెలుగు ఆర్టీసి బస్సు ప్రయాణికులతో పడిపోయినది. ఈ ప్రమాదంలో ఆరుగురు మహిళలు, ముగ్గురు పురుషులు డ్రైవర్ తో సహా 9 మంది మరణించినారు. మిగిలిన ప్రయాణికులకు బలమైన దెబ్బలు తగిలి ప్రాణాలతో బయటపడినారు. వివిధ హాస్పిటల్ లలో వైద్యం పొందుతున్న వారిని జనసేన పార్టీ తరుపున చింతలపూడి నియోజకవర్గం ఇంఛార్జ్ మేకా ఈశ్వరయ్య, జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీ కౌన్సిలర్ వలవల తాతాజీ, పట్టణ అధ్యక్షులు షేక్ పీరు, శివానంద స్వామి, గుబ్బల ప్రసాద్, నులకాని చందు ఇతర జనసేన పార్టీ నాయకులు పరామర్శించి, మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేశారు. అలాగే గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని జనసేన పార్టీ డిమాండ్ చేయడం జరిగింది. అలాగే మరణించిన వారి కుటుంబాలకు నష్ట పరిహారం, గాయపడిన వారికి నష్ట పరిహారం ఇచ్చి, మెరుగైన వైద్యం అందించాలని జనసేన పార్టీ తరుపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.

# రాష్ట్రం దివాళా తీస్తోందని చెప్పుకునే పరిస్థితి వైసీపీది

### చిత్తూరు జిల్లా జనసేన పార్టీ జాయింట్ సెక్రటరి కీర్తన



**చిత్తూరు, (జనస్వరం) :** లోక్ సభలో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి మా రాష్ట్రం దివాళా తీసిందని మమ్మల్ని ఆదుకోవాలని చెప్పిన పరిస్థితి వచ్చిందంటే రాష్ట్ర ఆర్థిక స్థితిని ఎంత దిగజార్చారో అర్థం అవుతోందని చిత్తూరు జిల్లా జనసేన పార్టీ జాయింట్ సెక్రటరి కీర్తన అన్నారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి మీద పెట్టాల్సిన దృష్టి, అప్పులు ఎక్కడ పుడతాయి అనే దాని పైన పెట్టారు. పాలకులు ప్రజా సమస్యల పైన పోరాడకుండా వ్యక్తిగత దూషణలలోనే కాలయాపన చేస్తూ ఉన్నారు. మీ విలువైన సమయాన్ని రాష్ట్ర అభివృద్ధి మీద పెట్టి ఉంటే ఈ రోజు మనం అప్పు అడుక్కునే స్థితిలో ఉండే వాళ్ళం కాదని. ప్రభుత్వ ఆస్తులను అమ్మి ఉద్యోగులకు జీతాలను ఇద్దామని ఆలోచిస్తున్నారే తప్ప కంపెనీలు రాష్ట్రానికి ఎలా తీసుకు రావాలని కాని యువతకు ఉపాధి కల్పించాలని కాని అస్సలు ఆలోచించడం లేదు. కేవలం ఒక వర్గాన్ని ఓటు బ్యాంకులా చేసుకోవడనికి సంక్షేమ పథకాల మీద శ్రద్ధ పెడుతున్నారే తప్ప ఆదాయ వనరుల్ని సమకూర్చాలనే అంశాల గురించి అస్సలు ఆలోచించట్లేదని ధ్వజమెత్తారు. ప్రస్తుతం రాష్ట్రం అప్పులు దాదాపుగా 6లక్షల కోట్లకు చేరిందని, అందులో 3 ఏళ్ళలో ఈ వైసీపీ ప్రభుత్వం దాదాపుగా 3 లక్షల కోట్లు చేసిన పరిస్థితి ఏర్పడింది. అప్పుల ఎక్కడ నుండి తీసుకురావాలా అనే దాని కన్నా ఆదాయ వనరులు ఎలా సృష్టించాలో వాటి మీద దృష్టి పెట్టాలని కోరారు.

## వరద ముంపు బాధితులకు మంచాలు, దుప్పట్లు పంపిణీ



**రాజంపేట, (జనస్వరం) :** రాష్ట్రంలో ఎక్కడ విపత్తు వచ్చినా సహాయం చేయడంలో జనసేన పార్టీ ముందు ఉంటుంది జనసేన నాయకులు రామచంద్రనాయక్, మాదాస్ నరసింహ అన్నారు. గత నెల నవంబర్ 19న రాజంపేట నియోజకవర్గంలో పది గ్రామాల్లో వరదలు వచ్చి భారీగా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరిగింది. వరద బాధితుల సహాయార్థంగా గురుపేటలో శనివారం జనసేన ఎన్నారై సేవాసమితి కువైట్ వారి ఆధ్వర్యంలో వరద బాధితులకు లక్ష 5000 రూపాయలు విలువ చేసే మంచాలు, దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. రాంచందర్ నాయక్ మాట్లాడుతూ వరదల్లో సర్వం కోల్పోయి సహాయం కోసం ఎదురుచూస్తున్న బాధితులను అందర్నీ ఆదుకోవడం మనందరి బాధ్యత అన్నారు. అలాగే జనసేన ఎన్నారై సేవాసమితి కమిటీ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. మాదాస్ నరసింహ మాట్లాడుతూ రూపాయి రూపాయి పోగు చేసుకుని కొనుక్కున్న వస్తువులన్నీ కళ్ళముందే నీటిపాలు అయ్యాయని వరద బాధితుల మాటలు వింటుంటే గుండె తరుక్కుపోతుంది అని, బాధితులతో కలిసి మాట్లాడి వారిని ఓదార్చారు. అలాగే జనసేన ఎన్నారై సేవాసమితి టీం సభ్యులందరికీ ఇంత మంచి సహాయాన్ని వరద బాధితులకు అందించినందుకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. రాజంపేట నియోజకవర్గ జనసేన నాయకులు ఆకుల సర్వయ్య మాట్లాడుతూ వేల కోట్ల ఆస్తి నష్టం జరిగితే ఈ ప్రభుత్వానికి నిమ్మకునీరెత్తినట్లు లేదని ప్రభుత్వంలో ఉన్న నాయకులు అందరూ వచ్చి తూతూమంత్రంగా వెళ్లిపోయారని, బాధితులను కనీసం పరామర్శ కూడా చేయకుండా పోయారన్నారు. ఈ కార్యక్రమంలో పుల్లంపేట జనసేన నాయకులు వరద అన్న ప్రసాద్, నందలూరు జనసేన నాయకులు కొట్టే శ్రీహరి, గురువి వాసు, శెట్టిపల్లి వెంకట ప్రసాద్, రాజంపేట చిరంజీవి యువత అధ్యక్షుడు గుగ్గిళ్ళ నాగార్జున, గంటా రమేష్, మాదాసు శివ, చింతల వెంకటేష్, శివ బంగారం, పీలేరు గౌస్, శివ కృష్ణ, టంగుటూరు ఈశ్వర్, సుబ్బు, ప్రశాంత్ జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

### ముస్లిం విద్యార్థులకు
## స్కాలర్ షిప్ ఇవ్వాలి

**నెల్లూరు టౌన్, (జనస్వరం) :** ముస్లిం మైనారిటీ విద్యార్థులకు 100శాతం స్కాలర్ షిప్ ను మంజూరు చేయాలని ముస్లిం మైనారిటీ జిల్లా నాయకులు షేక్. షానవాజ్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మైనారిటీ సంక్షేమ అధికారి సయ్యద్ అబ్దుల్ హమీద్ ను కలిసి మైనార్టీల సమస్యలపై వినతిపత్రాన్ని అందజేయడం జరిగింది. ఇటీవల వచ్చిన వరదల వలన ఇళ్లలోకి నీరు వచ్చి విద్యార్థులకు సంబంధించిన డాక్యుమెంట్లు, ఇతర విద్యాపత్రాలు నీటి ప్రవాహంలో కొట్టుకు పోయాయన్నారు.

అంతేగాకుండా మైనారిటీ స్కాలర్ షిప్ లకు సబంధించి పూర్తి సమాచారం లేక ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోలేకపోయారని తెలిపారు. స్కాలర్ షిప్ దరఖాస్తు డిసెంబరు 15వ తేదీతో ముగిసిందని ప్రకటించారని మైనార్టీలకు జరిగిన నష్టాన్ని దృష్టిలో ఉంచుకుని దరఖాస్తు గడువును పొడగించాలని కోరారు. షానవాజ్ వెంట మైనార్టీ నాయకులు సాదిఖ్ భాయి, లక్ష్మీమల్లేశ్వర రావు, ఇబ్రహీం, సిరాజ్ భాష తదితరులు పాల్గొన్నారు.

# అనంతసాగరం చెరువు ప్రధాన అలుగు ఎత్తు తగ్గించాలి

### రైతులతో కలిసి డి.ఆర్.ఓకి వినతిపత్రం ఇచ్చిన జనసేన నాయకులు నలిశెట్టి శ్రీధర్



**అనంతసాగరం, (జనస్వరం) :** మండలంలోని గోవిందంపల్లి, మంగుపల్లి, పాతాళ పల్లి, ముస్తాపురం, కామిరెడ్డిపాడు, చిలకలమర్రి, గౌరవరం గ్రామాలకు చెందిన పంటపొలాల ముంపునకు కారణమైన, అనంతసాగరం చెరువు ప్రధాన అలుగు ఎత్తు తగ్గించాలని అందుకు వీలుకాని పక్షంలో ముంపుకు గురైన పొలాలకు సరైన నష్టపరిహారం ఇవ్వాలని స్థానిక గ్రామ సర్పంచులు, అఖిలపక్ష నాయకులు మరియు రైతు సోదరులతో కలిసి ఆత్మకూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జ్ నలిశెట్టి శ్రీధర్ జిల్లా కలెక్టర్ ఆఫీసులో డి.ఆర్.ఓకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడు గ్రామాలకు చెందిన పంట పొలాలు ముంపునకు గురయ్యాయని పేర్కొనడం జరిగింది. ఈ ముంపునకు ప్రధాన కారణం అనంతసాగరం చెరువు అలుగును మూడు, నాలుగు అడుగుల మేర ఎత్తు పెంచడమే అని జిల్లా అధికారులకు విన్నవించడం జరిగింది. 1521వ సంవత్సరంలో విజయనగర సామ్రాజ్యాధీశుడైన శ్రీ కృష్ణ దేవరాయలు ఈ చెరువును నిర్మించారు. ఆరు వందల సంవత్సరాలుగా మెట్ట ప్రాంతమైన అనంతసాగరానికి సాగు, తాగునీటికి ఆధారంగా ఈ చెరువు నిలిచిందని పేర్కొన్నారు. గడచిన ఆరు వందల సంవత్సరాల కాలంలో ఏనాడు ఈ చెరువుకు పూడిక తీసింది లేదు. పూడిక తీయకుండానే ఈ చెరువు యొక్క నీటి నిల్వ సామర్థ్యం పెంచాలన్న ఉద్దేశంతో, ప్రస్తుత పాలకుల అవగాహనా లోపం కారణంగా ఈ చెరువు అలుగు ఎత్తు పెంచడం ద్వారా, మండలంలోని ఏడు గ్రామాలకు చెందిన పంట పొలాలు ముంపునకు గురయ్యాయి. ఇప్పటికైనా ఇరిగేషన్ అధికారులు సమీక్షించి, సర్వే జరిపించడం ద్వారా ఈ పంట పొలాలు ముంపునకు కారణాలపై ఒక నివేదిక రూపొందించాలని జనసేన తరఫున జిల్లా అధికారులను కోరడం జరిగింది. ఆ నివేదిక ఆధారంగా, చెరువు అలుగు ఎత్తు తగ్గించడమా, లేకపోతే ముంపునకు గురైన పొలాలకు తగిన నష్టపరి హారం చెల్లించడమా, ఏదో ఒక నిర్ణయానికి వచ్చి రైతులకు న్యాయం చేకూర్చాలని కోరడం జరిగింది.

# విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు జనసేన డిజిటల్ క్యాంపెయిన్

### జనసేన అధినేత పవన్ కళ్యాణ్

**అమరావతి, (జనస్వరం) :** విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణే లక్ష్యంగా జనసేన పార్టీ తరఫున ఈ నెల 18, 19, 20 తేదీల్లో డిజిటల్ క్యాంపెయిన్ చేపడదాం. ఇందులో భాగంగా స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వద్దు అనే విషయాన్ని బలంగా ముందుకు తీసుకువెళ్ళాలి. వైసీపీకి 151 మంది ఎమ్మెల్యేలు, 22 మంది లోక్ సభ సభ్యులు ఉండి కూడా ఉక్కు పరిశ్రమకు అనుకూలంగా గళం విప్పకపోగా కేంద్రానిదే బాధ్యత అంటూ తప్పించుకునే ధోరణిలో ఉంది. వారికి బాధ్యతను గుర్తు చేయాలన్న లక్ష్యంతో డిజిటల్ క్యాంపెయిన్ సాగిద్దాం. వైసీపీతోపాటు టీడీపీ ఎంపీలు ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లోనే విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ గురించి మాట్లాడాలి. ప్లకార్డులు ప్రదర్శించాలి. ఈ బాధ్యతను వారికి తెలియచేసేలా మన రాష్ట్రానికి చెందిన లోక్ సభ, రాజ్యసభ సభ్యులను ట్యాగ్ చేయాలి. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిలుపుదల చేయడంతోపాటు విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే విషయాన్ని పార్లమెంట్ కు తెలియచేయమని గౌరవ ఎంపీలను సోషల్ మీడియా ద్వారా కోరదాం. 18వ తేదీ ఉదయం 10గం.కు మన రాష్ట్ర ఎంపీలకు ట్యాగ్ చేసే డిజిటల్ క్యాంపెయిన్ ప్రారంభిస్తున్నాం. మీ లోక్ సభ నియోజక వర్గం నుంచి ఎన్నికైన పార్లమెంట్ సభ్యుడికి, రాష్ట్రం నుంచి ఎన్నికైన రాజ్యసభ సభ్యులకు ట్యాగ్ చేయండి. ఈ కార్యక్రమం వెనుక ముఖ్య ఉద్దేశ్యం – ఎంతో మంది బలిదానాలు, త్యాగాలతో వచ్చిన స్టీల్ ప్లాంట్‌ని కాపాడుకోవడం. వైసీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు గళం విప్పకుండా కేంద్రానిదే బాధ్యత అంటూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. వారికి బాధ్యత గుర్తు చేద్దాం. 'విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు' అనే నినాదం ప్రతి ఆంధ్రుడినీ కదిలించింది. జై తెలంగాణ అనగానే తెలంగాణ మొత్తం ఎలా మారుమోగుతుందో అలాంటిదే విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదం కూడా. రాష్ట్ర ప్రయోజనాల కోసం అన్ని పార్టీల ఎంపీలు కలసి రావాల్సిన సమయం ఇది. రాష్ట్ర విభజన నాటి నుంచి ఈ రోజు వరకు అలా ఏ రాజకీయ పార్టీ కలసి రాలేదు. రాజకీయ క్షేత్రంలో పార్టీల మధ్య విబేధాలు ఉన్నా ప్రతి పార్టీ అంతిమ లక్ష్యం ప్రజా సేవే. విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ ప్రతి ఆంధ్రుడి కర్తవ్యం. అందులో భాగంగా 18, 19, 20 తేదీల్లో పార్లమెంటు సమావేశాల్లో మన ఎంపీలకు వారి బాధ్యతను గుర్తు చేయాల్సిన అవసరం జనసేనకు ఉంది అనిపించింది. గౌరవనీయులైన వైసీపీ, టీడీపీల ఎంపీలకు జనసేన పార్టీ నుంచి ఇదే




మా విన్నపం. మీరు స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం పార్లమెంటులో ప్లకార్డులు ప్రదర్శించాల్సిన అవసరం ఉంది. అది మన బాధ్యత. ఇందుకు సంబంధించిన ముఖ్యమైన బాధ్యతను స్వీకరించి వైసీపీ అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని ఇంతకు ముందు కూడా కోరాము. వారు స్పందించలేదు. వైసీపీ నాయకత్వానికి మా మరో విన్నపం. మీరు అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి. మీతో కలసి నడవడానికి మేము సంసిద్ధతతో ఉన్నాం. అడగందే అమ్మయినా పెట్టదు అంటారు. మన రాష్ట్ర సమస్యలు, కష్టాలు కేంద్రం దృష్టికి తీసుకువెళ్లకపోతే తప్పు చేసిన వాళ్లమవుతాం. జనసేన పక్షాన మా వంతు బాధ్యతగా మేము విశాఖ స్టీల్ ప్లాంట్ ని ప్రైవేటీకరించవద్దు అనే నినాదాన్ని ఇస్తూ ప్లకార్డులు ప్రదర్శిస్తాం. కార్మికులు, కార్మికుల కుటుంబాలకు అండగా నిలుస్తాం. స్టీల్ ప్లాంట్ కోసం చేసిన త్యాగాలు, బలిదానాలు మేము మర్చిపోము. తెలంగాణ జిల్లాలకు చెందిన వారూ విశాఖ ఉక్కు సాధనకు ప్రాణ త్యాగం చేసిన విషయాన్ని గుర్తు చేసుకోవాలి. అదే బాధ్యతను గుర్తు చేస్తూ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరించవద్దని కోరుతున్నాం. మీరు మీ వంతు బాధ్యత నిర్వర్తించాలి. వైసీపీ ఎంపీలు, టీడీపీ ఎంపీలకు మీ బాధ్యతను గుర్తు చేస్తున్నాం. వైసీపీ ఎంపీలు ముందుండి పార్లమెంటులో స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశాన్ని అడ్డుకోవాలి. ఎన్నో త్యాగాలతో వచ్చిన పరిశ్రమ కాబట్టి పెట్టుబడుల ఉపసంహరణ వ్యవహారంలో పునరాలోచన చేయాలన్న విషయాన్ని కేంద్రానికి తెలియచెప్పాలి. ఆ కార్యక్రమాన్ని మీరు ముందుకు తీసుకువెళ్తారని ఆశిస్తూ.. డిజిటల్ క్యాంపెయిన్ లో భాగంగా ప్రతి పార్లమెంటు నియోజకవర్గంలో మీ ఎంపీలకు మీ పోస్టులు ట్యాగ్ చేయండి. పార్లమెంటులో ప్లకార్డులు ప్రదర్శించమని వైసీపీ ఎంపీలకు తెలియచెప్పాలి. వారికి బాధ్యతను గుర్తు చేయాలి.

# అమరావతికే జనసేన కట్టుబడి ఉంది

### రైతుల సభలో చిత్తూరు జిల్లా జనసేన నాయకులు




**తిరుపతి, (జనస్వరం) :** తిరుపతిలో నిర్వహించిన అమరావతి రైతుల మహాసభలో జనసేన పార్టీ నాయకులు పిఏసి సభ్యులు డా పసుపులేటి హరిప్రసాద్, తిరుపతి ఇంచార్జ్ కిరణ్ రాయల్, రాయలసీమ కో కన్వీనర్ రాందాస్ చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు డా పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ రాజధాని రైతుల కోసం ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని అనే మాటకు ఆరోజు కట్టుబడి ఉన్నారు. ఈరోజు కట్టుబడి ఉన్నారు. ఆయన రైతుల పక్షపాతి, గత ప్రభుత్వం రైతుల నుంచి బలవంతంగా భూములు లాకుంటున్న సమయంలో రైతులు ఇస్తే తీసుకోవాలే తప్ప బలవంతపు చర్యలకు పాల్పడవద్దు అని ఆరోజు తీవ్రంగా ఖండించారు. అదే విధంగా ప్రస్తుతం కొనసాగుతున్న ముఖ్యమంత్రి ఈ రాష్ట్ర ప్రజలను రైతులను మూడు రాజధానులు అంటూ మోసం చేస్తున్నారు అని దీనికి పవన్ కళ్యాణ్ గారు పూర్తి వ్యతిరేకమని అమరావతి రైతులకు మద్దతుగా ఈ రోజు మేము హాజరయ్యామని, అమరావతే రాజధానిగా ఉంటుందని జనసేన పార్టీ తరపున మా నాయకులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఇక్కడకు వచ్చి జనసేన తరపున పూర్తి మద్దతు తెలియజేయడం జరిగిందన్నారు. రాందాస్ చౌదరి మాట్లాడుతూ అమరావతి పరిరక్షణ మహోద్యమ సభకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సందేశం పంపారని జనసేన ప్రతినిధిగా మేము హాజరయ్యామని, అమరావతే రాజధానిగా ఉంటుందన్నారు. రైతుల పక్షాన జనసేన పార్టీ ఉంటుందని స్పష్టం చేసారు. రైతుల పాదయాత్ర జనం మదిలో నిలిచిపోతుందన్నారు.

## జనసైనికుల ఆత్మీయ సమావేశం

**పామిడి, (జనస్వరం) :** అనంతపురం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు టి.సి వరుణ్ సూచనల మేరకు పామిడి మండలం నిస్వార్థ సైనికులతో పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా మండల అధ్యక్షుడు నియామకం కార్యకర్తలు స్థితిగతులు, మండలంలో పార్టీ బలోపేతం భవిష్యత్ కార్యాచరణ అనే ప్రధానం అజెండాతో అనంతపురం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి వాసగిరి మణికంఠ ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయం డబ్బుతో ముడిపడిన వ్యవస్థ అని రాజకీయలవైపు కన్నెత్తి చూడలంటేనే భయపడేవారిని సైతం ఎంతో మంది యువకులకు ఆవకాశం కల్పించిన పార్టీ జనసేన అని అన్నారు.

గ్రామాలు అభివృద్ధి చెందాలంటే యువత లో ప్రశ్నించేతత్వం రావాలని అప్పుడే అవినీతి జరగకుండా పారదర్శకం గా అభివృద్ధి పనులు సక్రమంగా జరుగుతాయని తెలిపారు. నేటి వ్యవస్థ మార్పుకోసం జరుగుతున్న ఉద్యమాల్లో యువతరమే సింహాభాగంగా సాగుతుందని భావి భారత నిర్మాణం యువత చేతుల్లోనే ఉందని గుర్తుచేశారు. దేశానికి యువత ప్రధాన సంపద బలమైన ఆయుధం లాంటి వారని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అని అన్నారు. నియో జకవర్గంలో ఎవరికి ఏ సమస్య వచ్చినా ముందుగా స్పందించి పరిష్కారం చెప్పేది ఒక్క జనసేన మాత్రమే అని ఆయన అన్నారు. పార్టీ లతో, కులాలతో మతాలతో సంబంధం లేకుండా అందరికి సమన్యా యం చేసేది ఒక్క జనసేన మాత్రమే అని చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

# రా.ఎ రోడ్డును మీరు నిర్మించకపోతే పోరాటం చేస్తాం

### జనసేన నాయకులు కనపర్తి మనోజ్ కుమార్




ప్రకాశం, (జనస్వరం) : ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్ పిలుపు మేరకు, కొండేపి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు కనపర్తి మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో "ప్రజాభిప్రాయ సంతకాల సేకరణ" కార్యక్రమం పొన్నలూరులో నిర్వహించడం జరిగింది. కందుకూరు నుండి కనిగిరి వరకు ఉన్నటువంటి ప్రధాన రహదారిలో ముఖ్యంగా ముత్తరాసుపాలెం నుండి అగ్రహారం వరకు ఉన్న రహదారి నిత్యం ప్రమాదాలకు దారి తీస్తుంది. ఇప్పుడున్న నాయకులకు గానీ అధికారులకు గానీ పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్న తీరు ప్రజలందరిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఈ వైసీపీ నాయకులకు ఎందుకు ఓటు వేసి గెలిపించామె.. అని ప్రజలంతా బాధతో కన్నీరు మున్నీరవుతున్నారు. నిత్యం ఈ రహదారిలో యాక్సిడెంట్లు జరుగుతూ ఉంటే నాయకులు చూసి కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. జనసేన పార్టీ నాయకులు ఈరోజు ఈ రహదారిలో ప్రయాణించే ప్రయా ణికుల ఇబ్బందులు తెలుసుకుని వారి యొక్క అభిప్రా యాలు సేకరించి వారి నుండి సంతకాలు స్వీకరిం చాం. పొన్నలూరు మండలం RIకి వినతి పత్రం కూడా ఇవ్వడం జరిగింది. అదే విధంగా R&B అధికారులకి కూడా సోమవారం రోజున వినతి పత్రం ఇవ్వడం జరుగుతుంది. మేము స్వీకరించిన "ప్రజాభిప్రాయ సంతకాల సేకరణ" పత్రాలను సోమవారం రోజు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యను వివరించడం జరుగుతుందని అన్నారు. ఈ రహదారికి శాశ్వత పరిష్కారం చూపించకపోతే జన సేన పార్టీ నుండి మేము అతి త్వరలో "దీక్ష " చేపడతాము. ఈ రోడ్డుకి ప్రభుత్వం నుండి పరిష్కార మార్గం జరిగేలా చేస్తాము. ప్రజల కోసం, ప్రజల పక్షాన, ప్రజలకు అండగా, ప్రజలకు తోడుగా, ప్రజ లకు ధైర్యంగా, జనసేన పార్టీ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కనపర్తి మనోజ్ కుమార్ తో పాటు దేగల దొరస్వామి నాయుడు, తిరుమల్ రెడ్డి, నరేంద్ర, ఐనబత్తిన రాజేష్, శ్రీకాంత్, నాగార్జున, రానా, రమేష్, చంద్ర శేఖర్, భాషా, భార్గవ్, సాయి, మహ మ్మద్ భాష, ఖాజావలి, లక్ష్మణ్ మొదలైన జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## చక్కెర కర్మాగారాన్ని పరిశీలించడానికి వచ్చిన ఎపిఐఐసి కమిటీ

**- అడ్డుకున్న ఆమదాలవలస నియోజకవర్గ జనసేనపార్టీ ఇంఛార్జ్ పేడాడ రామ్మోహన్ రావు**



ఆమదాలవలస, (జనస్వరం) : ఆమదాలవలస చక్కెర కర్మాగారం అంశం 2016 లో నుండి కోర్టులో పెండింగ్ లో ఉన్న కేసు రైతులకు అనుకూలంగా, చక్కెర కర్మాగారం అమ్మకం చెల్లరాదని మరియు సహకార రంగంలో నడిపించాలని తీర్పు ఇవ్వగా అలాగే కోర్టులో కొనసాగుతున్న తరుణంలో కర్మాగారంను అమ్మకానికి ప్రభుత్వం చేపడుతున్న చర్యల్లో భాగంగా ఈరోజు ఫ్యాక్టరీ ని సందర్శించిన ఎపిఐఐసి కమిటీని జనసేన పార్టీ ఆమదాలవలస నియోజకవర్గ ఇంచార్జీ పేడాడ రామ్మోహన్ రావు స్థానిక రైతులతో కలిసి ఇక్కడికి రావడానికి గల కారణాలను నిలదీశారు. ఈ కార్యక్రమంలో రామ్మోహన్ రావుతో పాటు జనసేన కార్యకర్తలు అలాగే స్థానిక బిజెపి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

జనస్వరం

అక్షరమే ఆయుధం

www.janaswaram.com

## పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తపత్రిక (వార సంచిక) నందు మీ వాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటన లను మన వార్తా పత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా..? మీ సమ స్యలను మా పత్రికలో విన్నవించుకోవాలని అనుకుంటున్నారా..? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ కింది వాటిని పంపించండి

వాట్సాప్ / టెలిగ్రామ్ - 9642067900

జీ మెయిల్ - janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్ సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తా ప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా, చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము..

phone pe / google pay

UPI id : janaswaram@ybl

## విశాఖ ఉక్కు పరిరక్షణ డిజిటల్ ఉద్యమానికి విశేష స్పందన

**అమరావతి, (జనస్వరం) :** జనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఇచ్చిన పిలుపు మేరకు విశాఖ ఉక్కు ప్రయివేటీకరణ వద్దు అంటూ ట్విటర్లో అన్ని వర్గాల వారు, జనసేన నాయకులు, జన సైనికులు, వీర మహిళలు విశేషంగా స్పందించారు. పవన్ కళ్యాణ్ శనివారం ఉదయం 10 గంటలకు #Raise_ Placards_ ANDHRA_MP, #SaveVizagSteel Plant హ్యాష్ ట్యాగ్‌లతో కూడిన ప్లకార్డు, విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు అనే నినాదంతో కూడిన ప్లకార్డుని ట్విటర్ లో పోస్టు చేసి డిజిటల్ ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. అన్ని జిల్లాల నుంచి పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నాయి. స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం మన రాష్ట్ర లోక్ సభ సభ్యులు, రాజ్యసభ సభ్యులకు బాధ్యత గుర్తు చేస్తూ ఉక్కు పరిశ్రమను కాపాడేందుకు పార్లమెంట్లో ప్లకార్డులు ప్రదర్శించాలని కోరుతూ ట్వీట్స్ చేశారు. ఎంపీలకు ట్యాగ్ చేస్తూ ఈ డిజిటల్ క్యాంపైన్ ను దిగ్విజయంగా నడుస్తోంది. #Raise_Placards_ANDHRA_MP, #SaveVizagSteelPlant హ్యాష్ ట్యాగ్ ల ద్వారా మొదలైన ఈ డిజిటల్ క్యాంపైన్ 600 మిలియన్లకు రీచ్ అయింది. జాతీయ స్థాయిలో ట్విట్టర్ ట్రెండింగ్ లో నిలిచింది. పార్టీ పి.ఏ.సి. ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారితో పాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, పి.ఏ.సి. సభ్యులు, జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, అధికార ప్రతినిధులు, నియోజక వర్గాల ఇంచార్జులు, నాయకులు విశాఖ ఉక్కు పరిరక్షణకు ఎంపీలు స్పందించాలని ట్విట్టర్ ద్వారా కోరారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు, ప్లాంట్ దగ్గర ఉద్యమం చేస్తున్న కార్మిక సంఘాల ప్రతినిధులు రాష్ట్ర ఎంపీలు ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ఉక్కు పరిశ్రమ పరిరక్షణ కోసం ప్లకార్డులు ప్రదర్శించాలని కోరుతూ ట్విటర్ లో పోస్ట్ చేశారు. అదే విధంగా రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో విద్యార్థులు ఈ ఉద్యమంలో పాలుపంచుకున్నారు.

## పార్లమెంట్లో విశాఖ ఉక్కును ప్రైవేటుపరం చేయవద్దని ప్లకార్డులను ప్రదర్శించాలి

**- విశాఖ ఉక్కు ప్రైవేటుపరం చేయవద్దని కలసి పోరాడుదామని పవన్ కళ్యాణ్ ఆహ్వానిస్తుంటే వైసీపీ ఎందుకు పారిపోతున్నారు**

**- విశాఖ ఉక్కు కోసం పార్లమెంటు, రాజ్యసభలో పోరాడే బాధ్యత, ధైర్యం వైసీపీ ఎంపీలకు లేదా?**

**- మిథున్ రెడ్డి, విజయసాయి రెడ్డి గారలు ఎక్కడ?**

**- రాష్ట్రంలో ఐదు కోట్ల ప్రజల ఆత్మగౌరవం నిలబెట్టేందుకు పోరాటం చేస్తున్న ఏకైక వ్యక్తి పవన్ కళ్యాణ్**

**- 5 కోట్ల ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెడతారా?**

**విజయవాడ, (జనస్వరం) :** విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు పై జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు ఇచ్చిన పిలుపు మేరకు డిజిటల్ క్యాంపయిన్‌లో భాగంగా రాష్ట్ర అధికార ప్రతినిధి విజయవాడ నగర అధ్యక్షులు పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జ్ పోతిన వెంకట మహేష్ కార్యాలయంలో విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు ఉద్యమంలో మరణించిన అమరవీరులకు నివాళులు అర్పించిన అనంతరం విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని ప్లకార్డ్స్ ను ప్రదర్శించారు అనంతరం మహేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఐదు కోట్ల ప్రజల ఆత్మగౌరవం నిలబెట్టేందుకు పోరాటం చేస్తున్న ఏకైక వ్యక్తి పవన్ కళ్యాణ్ గారిని, విశాఖ ఉక్కు ప్రైవేటుపరం చేయవద్దని కలసి పోరాడుదామని పవన్ కళ్యాణ్ ఆహ్వానిస్తుంటే వైసీపీ ఎందుకు పారిపోతున్నారోసమాధానం చెప్పలని. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు ఉద్యమంలో ఎందరో అమరవీరుల అయ్యారని, విశాఖ ఉక్కు కోసం 1970లో 7గురు ఎంపీలు, 67 మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేసి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారని, కాని నేడు వైసీపీ ఎంపీలకు పార్లమెంటు మరుయు రాజ్యసభ సమావేశాల్లో ప్లే కార్డ్స్ చూపించే ధైర్యం ఎందుకు చేయలేకపోతున్నారో రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని, ఏపీ ఎంపీలకు పోరాడే బాధ్యత లేదా అని ప్రశ్నించారు. 5 కోట్ల ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెడతారా అని అన్నారు, మిథున్ రెడ్డి, విజయ సాయి రెడ్డి ఎక్కడని, డిల్లీలో కాలక్షేపం చేస్తున్నారని, ఢిల్లీలో రగ్గులు కప్పుకొని పార్లమెంట్ లో పోరాడకుండా దాక్కుంటారా అని, అఖిలపక్షం ఏర్పాటు భయమెందుకని,పార్లమెంట్లో ప్లకార్డులు ప్రదర్శించే ధైర్యం కూడా ఏపీ ఎంపీలకు లేదా అని, మీకు ఉద్యమం చేయడం రాకపోతే పవన్ కళ్యాణ్‌ని చూసి నేర్చుకోవాలని ఆదర్శంగా తీసుకోవాలని, వైసీపీ ఎంపీ రఘురామ కృష్ణంరాజుని చూసైనా మిగతా వైసీపీ ఎంపీలు ఉద్యమించాలని,. టీడీపీ ఎంపీలు ఉద్యమించాలన్నారు. పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు మహేష్ ఈ కార్యక్రమాన్నితన ట్విట్టర్ ఖాతా ద్వారా పార్లమెంట్ వైసీపీ పార్లమెంట్ ఫ్లోర్ లీడర్ మిథున్ రెడ్డికి, రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డికి విజయవాడ స్థానిక ఎంపీ కేశినేని నానికి మరొక ఏపీ ఎంపీ పరిమల్ నత్వానికి ట్యాగ్ చేసినారు.

